# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 31-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:270 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## బెంగళూరు ఆలయంలో దారుణం

మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి ఆలయంలోకి ప్రవేశించి దేవుడి విగ్రహాన్ని చెప్పుతో కొట్టాడు. ఈ సంఘటన బెంగళూరు దేవరబిసనహళ్లిలోని వేణుగోపాల స్వామి ఆలయంలో చోటుచేసుకుంది. ఆగ్రహానికి గురైన స్థానికులు, భక్తులు ఆ వ్యక్తిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసుల కథనం ప్రకారం నిందితుడిని 45 ఏళ్ల కబీర్ మొండల్‌గా గుర్తించారు.



## బీహార్‌లో వేడెక్కిన రాజకీయం

**నేడు మోదీ ప్రచారం, నిన్న రాహుల్ విమర్శలు**

- బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ
- నేడు ముజఫర్‌పూర్, ఛప్రాలో రెండు బహిరంగ సభలు
- ఎన్డీఏ కూటమిదే ఘన విజయమని ధీమా
- ఓట్ల కోసం మోదీ ఏ డ్రామా అయినా ఆడతారన్న రాహుల్ గాంధీ

**అక్టోబర్30,(నిజం చెప్తుతాం)**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరింది. ప్రధాన పార్టీల అగ్రనేతల పర్యటనలతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాని నరేంద్ర మోదీ నేడు ముజఫర్‌పూర్, ఛప్రాలలో రెండు ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటన ద్వారా ఎన్డీఏ కూటమి ప్రచారాన్ని మరింత ఉద్ధృతం చేయనున్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ బీహార్‌లో బీజేపీ-ఎన్డీఏ కూటమి సంపూర్ణ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. "బీహార్‌లోని నా కుటుంబ సభ్యులే ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం కోసం స్వయంగా బరిలోకి దిగారు.


## ఉపఎన్నికల కోసమే కాంగ్రెస్ ఆపద మొక్కులు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మరోసారి ట్విట్టర్ దాడి
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపు
- జూబ్లీహిల్స్‌లో ఓడిస్తేనే గ్యారెంటీలు అమలవుతాయి
- రెండేళ్ల తర్వాత క్షేత్రస్థాయి వాస్తవాలను కాంగ్రెస్ గ్రహించింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,అక్టోబర్30,(నిజం చెప్తుతాం)**

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం ద్వారానే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన వరుస ట్వీట్లు చేశారు.జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కకుండా చిత్తుగా ఓడించాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. అలాంటి ఓటమి రుచి చూస్తేనే అధికార పార్టీకి భయం పట్టుకుంటుందని, అప్పుడే పెండింగ్‌లో ఉన్న హామీల అమలుపై దృష్టి పెడుతుందని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయి వాస్తవాలు అర్థమవుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు.ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 'ఆపదమొక్కులు' మొక్కుతోందని కేటీఆర్ విమర్శించారు. పార్టీ పరువు కాపాడుకోవడం కోసమే రకరకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే సినీ కార్మికులకు కొత్త వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోనుండడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేనంత హడావుడిగా హైదరాబాద్ వీధుల్లో తిరగడం వంటివి చేస్తున్నారని ఆరోపించారు. ఇవన్నీ కాంగ్రెస్ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని కేటీఆర్ తెలిపారు. ఈ ఉపఎన్నికలో ప్రజలు కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి చెబితేనే, రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.



## సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

- ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం
- 2025 నవంబర్ 24న బాధ్యతలు స్వీకరించనున్న కొత్త సీజేఐ

**న్యూఢిల్లీ,అక్టోబర్30,(నిజం చెప్తుతాం)**

సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ నియామకాన్ని కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ భూషణ్ ఆర్. గవాయ్ సిఫార్సు మేరకు ఈ నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. 2025 నవంబర్ 24వ తేదీ నుంచి జస్టిస్ సూర్యకాంత్ నియామకం అమల్లోకి వస్తుందని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది.




## మలేషియాలోనూ మన యూపీఐ

- మలేషియాలోనూ అందుబాటులోకి రానున్న యూపీఐ చెల్లింపులు
- రేజర్‌పే, ఎన్‌పీసీఐ భాగస్వామ్యంతో ఈ కీలక ఒప్పందం
- భారత పర్యాటకులకు కరెన్సీ మార్పిడి కష్టాలు దూరం

భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐ మరో దేశానికి విస్తరించింది. ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ రేజర్‌పే , త్వరలోనే మలేషియాలో భారత పర్యాటకులు యూపీఐ ద్వారా చెల్లింపులు చేయవచ్చని గురువారం కీలక ప్రకటన చేసింది.

## మద్యం తాగాడని చెప్పేందుకు బ్రీత్ ఎనలైజర్ ఒక్కటే ఆధారం కాదు

- నిర్ధారణ కోసం రక్త, మూత్ర పరీక్షలు తప్పనిసరన్న కోర్టు
- టీజీఎస్ఆర్టీసీ డ్రైవర్ తొలగింపు కేసులో ఈ వ్యాఖ్యలు
- కేవలం బ్రీత్ టెస్ట్ ఆధారంగా ఉద్యోగిని తొలగించడం చెల్లదని తీర్పు
- ఇది ప్రాథమిక ఆధారమే కానీ తుది రుజువు కాదని వెల్లడి



**హైదరాబాద్,అక్టోబర్30,(నిజం చెప్తుతాం)**

బ్రీత్ ఎనలైజర్ (శ్వాస పరీక్ష) పరీక్షలో మద్యం తాగినట్టు తేలినంత మాత్రాన దానిని తుది నిర్ధారణగా పరిగణించలేమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. కేవలం ఈ ఒక్క పరీక్ష ఆధారంగా ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం చెల్లదని బుధవారం కీలక తీర్పు వెలువరించింది. బ్రీత్ టెస్ట్ ఫలితాలను నిర్ధారించేందుకు తప్పనిసరిగా రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించాలని తేల్చి చెప్పింది.టీజీఎస్ఆర్టీసీ డ్రైవర్ ఎ. వెంకటి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ నమవరపు రాజేశ్వర్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం జిల్లా మధిర డిపోలో పనిచేస్తున్న వెంకటి, మద్యం తాగి డిపో వద్ద నిరసనలో పాల్గొన్నారని ఆరోపిస్తూ టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అతడిని విధుల నుంచి తొలగించింది. అతడి చర్యల వల్ల ఆర్టీసీకి రూ.18,532 నష్టం వాటిల్లిందని, సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిందని ఆర్టీసీ వాదించింది.



## గాజాపై మళ్లీ బాంబుల వర్షం

**104 మంది పాలస్తీనియన్ల మృతి**

గాజాలో మరోసారి బాంబుల మోత మోగుతోంది.. ఇజ్రాయెల్ నుంచి బాంబుల వర్షం కురుస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత కొన్ని రోజులుగా నెలకొన్న ప్రశాంతత తాజాగా చెదిరిపోయింది. అయితే ఇందుకు కారణం హమాస్ ఉగ్రవాదులేనని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) ఆరోపిస్తోంది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఆదేశాలతో మళ్లీ దాడులు ప్రారంభించింది. తాము కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడి ఉన్నప్పటికీ హమాస్ పదే పదే ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో ప్రతీకార దాడులు చేయక తప్పడం లేదని వివరణ ఇచ్చింది. తాజాగా బుధవారం ఇజ్రాయెల్ సైన్యం జరిపిన బాంబు దాడుల్లో గాజాలో 104 మంది మరణించినట్లు సమాచారం.



## ధర్మస్థల కేసులో భారీ ట్విస్ట్

- ధర్మస్థల సామూహిక ఖననం కేసులో అనూహ్య మలుపు
- ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లభించలేదని తేల్చిన సిట్ దర్యాప్తు

కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థలంలో సామూహిక ఖననం జరిగిందంటూ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కేసు అనూహ్య మలుపు తిరిగింది. ఈ కేసులో ఎవరైతే ఫిర్యాదు చేశారో, ఆ కార్యకర్తలే ఇప్పుడు తమ ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలంటూ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## ఆఫ్ఘన్ సరిహద్దులో భీకర పోరు

- పాకిస్థాన్ ఆర్మీ కెప్టెన్ సహా ఆరుగురు సైనికుల మృతి
- కుర్రం జిల్లాలో ఇంటెలిజెన్స్ ఆపరేషన్ సందర్భంగా ఘటన
- ఏడుగురు ఉగ్రవాదులను హతమార్చిన సైన్యం



పాకిస్థాన్‌లో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దు సమీపంలోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో జరిగిన ఈ ఘటనలో పాక్ ఆర్మీ కెప్టెన్‌తో సహా ఆరుగురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఆపరేషన్‌లో ఏడుగురు ఉగ్రవాదులను కూడా హతమార్చినట్లు పాక్ సైనిక మీడియా విభాగం ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) ఒక ప్రకటనలో తెలిపింది.

## సర్దార్ పటేల్ వారసత్వాన్ని కాంగ్రెస్ గౌరవించలేదు

- ఆయన మరణించాక భారతరత్న ఇవ్వడానికి కాంగ్రెస్ కు 41 ఏళ్లు పట్టిందని విమర్శ

**పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా భారీ కార్యక్రమాలకు పిలుపు**

**న్యూఢిల్లీ,అక్టోబర్30,(నిజం చెప్తుతాం)**

భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ వారసత్వాన్ని గౌరవించడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విమర్శించారు. పటేల్ మరణించిన 41 సంవత్సరాల తర్వాత ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. సర్దార్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల నేపథ్యంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. "సర్దార్ పటేల్ మరణానంతరం ఆయన వారసత్వాన్ని చెరిపివేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది. ఆయనకు భారతరత్న ఇవ్వడానికి 41 ఏళ్ల సమయం పట్టింది



# 4 లక్షల రూపాయలతో కుప్టి గ్రామంలో శబరిమాత ఆశ్రమా నిర్మాణానికి భూమిపూజ చేసిన ఆడే గజేందర్

నేరడిగొండ అక్టోబర్ 30,(నిజం న్యూస్, ప్రతినిధి):నేడు నేరడిగొండ మండలంలోని కుప్టి గ్రామంలో శబరిమాత ఆశ్రమా నిర్మాణానికి గ్రామస్తులతో కలిసి భూమిపూజ చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ సందర్భంగా భూమిపూజకు గ్రామానికి వచ్చిన ఆడే గజేందర్ ని ముందుగా ఘనంగా డప్పుచప్పులతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించిన కుప్టి గ్రామస్తులు మరియు శబరి మాత భక్తులు, ఇచ్చిన మాటప్రకారం శబరిమాత ఆశ్రమ నిర్మాణానికి 4 లక్షలు నిధులు మంజూరు చేసిన ఆడే గజేందర్ ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ నేను శబరిమాత భక్తుడినే, మొన్న కుమారి శబరిమాత ఆశ్రమానికి అడిగిన వెంటనే 2 బోర్లు వేయించా, మాత ఆశీసులు నియోజకవర్గ ప్రజలందరి పై ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, కుమారి పాక్స్ చైర్మన్ మందుల రమేష్, సీనియర్



నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, బోథ్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నారాయణ గౌడ్, శ్రీరామోజీ నారాయణ, అగ్గు రమేష్ యాదవ్, మురళి గౌడ్ ,యండి సద్దాం, కళ్యెం భోజన, ఆకుల వెంకటరమణ, ఆకుల రాజేశ్వర్,బొజ్జ రాజేశ్వర్, గైన్ నరేష్, పులి మురళి తదితరులు ఉన్నారు.

# టిపిసిసి ఎస్సి డిపార్టుమెంట్ జాయింట్ కన్వీనర్ గా కత్తెరపాక రాజేష్ నియామకం

జన్నారం,అక్టోబర్ 30,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలంలోని కామన్ పల్లి గ్రామానికి చెందిన కత్తెరపాక రాజేష్ ను టిపిసిసి ఎస్సి డిపార్టుమెంట్ జాయింట్ కన్వీనర్ గా నియమిస్తున్నట్టు ఎస్సి డిపార్టుమెంట్ చైర్మన్ నగరిగిరి ప్రీతమ్ నియామక పత్రాన్ని అందజేశారు.జన్నారం మండలంతో పాటు ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని ప్రీతమ్ తెలిపారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా కత్తెరపాక రాజేష్ కు మండలంలోని పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



# భారీ వర్షాల నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలకు సూచనలు చేసిన భూక్య జాన్సన్ నాయక్

జన్నారం,అక్టోబర్ 30,(నిజం చెపుతాం న్యూస్)దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుఫాన్ మొ%శీ%త తీరం దాటి ఉత్తర వాయువ్య దిశగా తెలంగాణాపై ప్రభావం చూపనుందని వాతావరణశాఖ సూచనల మేరకు వర్షాలు,వరదల పట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ తెలిపారు.లోతట్టు ముంపు ఉన్న ప్రాంతాల్లో ఉన్నవారిని అధికారులు గుర్తించి తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలని ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అత్యవసరమైతేనే



బయటకు రావాలని,లోతట్టు ప్రాంత ప్రజలకు బీఆర్ఎస్ నాయకులు అందుబాటులో ఉండాలని భూక్య జాన్సన్ నాయక్ కోరారు.పురాతన ఇండ్లలో నివసిస్తున్నవారు తక్షణమే ఇంటిని విడిచి సమీపంలోని ప్రభుత్వ భవనాలు,పాఠశాలలో ఆశ్రయం పొందాలని తెలిపారు.కరెంట్ స్తంబాలు, వైర్లను ముట్టుకోవద్దన్నారు.ముఖ్యంగా చిన్న పిల్లలను ఇంట్లోనే ఉంచాలని బయటకు రానివ్వద్దని తెలిపారు.ముంపు బాధిత ప్రాంతాల్లో నాయకులు,కార్యకర్తలు అందుబాటులో ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 108 కి ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# నేరడిగొండ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కుప్టి బిఆర్ఎస్ నాయకులు

### - కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారు - ఆడే గజేందర్

నేరడిగొండ అక్టోబర్ 30(నిజం న్యూస్, ప్రతినిధి): నేడు బుధవారం నేరడిగొండ మండలంలోని కుప్టి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంబకంటి మోహన్, బొజ్జా నారాయణ, అంబకంటి రాజేశ్వర్, లింగన్న, మద్దుల రాజేశ్వర్, ఆరెల్లీ రాజేశ్వర్, శ్రీనివాస్, కలిపాక అశోక్, సాయన్న, సంతోష్, రాజేశ్వర్ మహిళలు బొజ్జా వనిత, దూడ రాజమ్మ, ఒరగంటి సాయమ్మ, మెట్లు లక్ష్మీ, సుజాత, వనిత దాదాపు 50 మంది బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత, కొత్త లేకుండా అందరూ



కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బోత్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంతరావు కుమారి ప్యాక్స్ చైర్మన్ మందుల రమేష్, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి ,బోథ్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నారాయణ గౌడ్, శ్రీరామోజీ నారాయణ,అగ్గురమేష్,మురళి గౌడ్,నరేష్ ,బొజ్జ రాజేశ్వర్, ఎండి సద్దాం తదితరులున్నారు.

# అకాల వర్షం..అన్నదాతకు నష్టం!!

జన్నారం,అక్టోబర్ 30,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండలంలో బుధవారం సాయంత్రం నుంచి కురిసిన అకాల వర్షానికి పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది.మండలంలోని కామన్ పల్లి గ్రామానికి చెందిన దుర్గం బాపు ఒక ఎకరం పొలం కోతకు సిద్ధంగా ఉండగా నేలకొరిగింది.అలాగే పలు గ్రామాల్లో తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి తడిసిముద్దయ్యింది.జన్నారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో చేతికొచ్చిన పంట నేలకొరగడంతో రైతన్న కుదేలవుతున్నాడు.భారీ వర్షాల కారణంగా ఈదురుగాలులతో కోతకు వచ్చిన వరిపైరు నేలకొరిగింది. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.పది రోజుల్లో చేతికి వచ్చే పంట నేలకొరగడంతో రైతులు బోరున విలిపిస్తున్నారు.నేలకొరిగిన పంటను కటింగ్ సమయంలో హార్వెస్టర్ కు ఎక్కువ సమయం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇటు దిగుబడి



తగ్గి ఉన్న పంటను వర్ష ప్రభావం నుంచి కాపాడుకోవడానికి రైతులు నానా కష్టాలు పడుతున్నారు.నేలకొరిగన వరి ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఇలా అకాల వర్షం వల్ల నష్టం మిగిలిందని నష్టపోయిన తమని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# సోమాజిగూడ లో కేటీఆర్ పర్యటన కోసం రూట్ మ్యాప్ ను పరిశీలిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 30 నిజం చెపుతాం సోమాజిగూడ డివిజన్ లో నవంబర్ 4వ తేదీన జరిగే కేటీర్ పర్యటన సందర్భంగా రూట్ మ్యాప్ ను పరిశీలిస్తున్న సబితమ్మ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎం ఎల్ సి నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సోమాజిగూడ డివిజన్ పార్టీ అధ్యక్షుడు అప్పుఖాన్ మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, మధు యాదవ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రైవేట్ స్కూల్ బస్సులు తనిఖీ నిర్వహించారు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లాలో స్కూల్ బస్సులను,ప్రైవేట్ బస్సులను తనిఖీలు నిర్వహన పోలీస్ కమిషనర్ వెల్లడి.నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ డివిజన్ పరిధిలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్.పి.సాయి చైతన్య,ఐపీఎస్.ఆదేశాల మేరకు పోలీస్ శాఖ మోటార్ వాహనాల శాఖ ఆధ్వర్యంలో స్కూల్ బస్సులు ప్రైవేట్ బస్సులను తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సంబంధిత అధికారులు.వాహనాల పత్రాలు.డ్రైవింగ్ లైసెన్సులు.ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు.ఇన్స్యూరెన్స్ వివరాలను పరిశీలించారు.విద్యార్థుల భద్రత దృష్ట్యా ఈ తనిఖీలు చేపట్టారని అధికారులు తెలిపారు.నియమాలను ఉల్లంఘించిన వాహనాలపై కేసులు నమోదు చేసి,డ్రైవర్లకు హెచ్చరికలు జారీ చేశారు.



## త్యాగమూర్తులను స్మరించుకుందాం
# పోలీస్ అమరవీరులకు నివాళులర్పిద్దాం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 30 నిజం చెపుతాం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగాగురువారం ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ వారు, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల ఆశయాలను, మనము చట్టాలను గౌరవించుట ద్వారా రోడ్డు నియమాలను పాటించుట ద్వారా వారి ఆశయాలను గౌరవించవచ్చు వాటిని నెరవేర్చవచ్చని తెలియపరుస్తూ ఉప్పల్ రింగ్ రోడ్ లో బైకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది.

# మాగంటి సునీత గోపీనాథ్ కూతుర్ల ఇంటింటి ప్రచారం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 30 నిజం చెపుతాం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు యూసుఫ్ గూడా డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించాలని కొరుతు మాగంటి గోపీనాథ్ కూతుర్లు అక్షర, శిశిర, స్థానిక కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పావని గౌడ్ లు ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది



# జూబ్లీహిల్స్ ఎలక్షన్ ప్రచారంలో దూసుకుపోతున్న ఉప్పల్ నాయకులను ప్రశంసించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 30 నిజం చెబుతాంజూబ్లీహిల్స్ ఎలక్షన్ ప్రచారంలో తనదైన శైలిలో వినూత్న ప్రచారంతో దూసుకుపోతున్న ఉప్పల్ బూత్ ఇన్చార్జీలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి,మాస శేఖర్,కోకొండ జగన్ ,చేర్యాల శ్రీనివాస్,నీ మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రా రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో మాట్లాడుతూ ఉప్పల్ నాయకులు బాగా కష్టపడి పని చేస్తున్నారని వారిని ప్రశంసించడం జరిగింది. అనంతరం మాజీ మంత్రివర్యులు మాట్లాడుతూ పార్టీకి అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి పార్టీలోతగిన గుర్తింపు లభిస్తుందని మునుముందు మంచి అవకాశాలు వస్తాయని అంకిత భావంతో ప్రతి ఒక్కరూ పనిచేసే పార్టీ విజయానికి కృషి చేయాలని



అన్నారు కార్యక్రమంలో శ్యామ్ బంటి సాయి మొదలగురు పాల్గొన్నారు.

# రహమత్ నగర్ డివిజన్ మీనాక్షి నగర్ లో ప్రచారం చేస్తున్న ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 30 నిజం చెపుతా%శీ %జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహమత్ నగర్ డివిజన్లోని మేనాక్షి నగర్ లో ఇంటింటి ప్రచారంలో భాగంగా కాలనీ వాసులతో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను గురించి వారికి తెలియజేస్తూ జరగబోయే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి వారి యొక్క పూర్తి మద్దతు ఇవ్వాలని కోరగా వారు దానికి సానుకూలంగా స్పందించి పూర్తి స్థాయి మద్దతు ఇస్తాను అని తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ నియామకాన్ని కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ భూషణ్ ఆర్. గవాయ్ సిఫార్సు మేరకు ఈ నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. 2025 నవంబర్ 24వ తేదీ నుంచి జస్టిస్ సూర్యకాంత్ నియామకం అమల్లోకి వస్తుందని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది.ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ 2025 నవంబర్ 23న 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిని తదుపరి సీజేఐగా నియమించే సంప్రదాయం ప్రకారం, జస్టిస్ గవాయ్ తన తర్వాత జస్టిస్ సూర్యకాంత్ పేరును సిఫార్సు చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడప ప్రచారం

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 30 నిజం చెబుతా%శీ%జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో శ్రీనగర్ కాలనీ ఇన్చార్జ్ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశం మేరకు గడపగడపకు ప్రచారం చేసి ఓటు అభ్యర్థించడం జరిగినది, ప్రజలు కూడా బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకి ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ముదిరాజ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# పోలీస్ అమరవీరులకు దినోత్సవం



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ అక్టోబర్ 30పోలీస్ అమరవీరుల స్మరణ దినోత్సవం లో గురువారం నిజం సాగర్ పోలీస్ స్టేషన్లో విధి నిర్వహణలో పోలీస్ అమరవీరులను ఆశయాలను మనము చట్టాలను గౌరవించుట నియమాలను పాటించుట ద్వారా వారి ఆశయాలను గౌరవించవచ్చు వాటిని నెరవేర్చవచ్చని తెలియపరుస్తూ నిజం సాగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ యొక్క విధి నిర్వహణల గురించి తెలుపనైనది

# గోమాతలో సకలదేవతలుకొలువై ఉన్నారు.



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 ( నిజం చెపుతాం)గోమాతలో సకల దేవతలు కొలువై ఉంటార ని గోమాతను పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి నారాయణపేట జిల్లా అధ్యక్షుడు డాక్టరేట్ కాకర్ల భీమయ్య అన్నారు. గురువారం నారాయణపేట పట్టణంలోని మూడో వార్డు సింగర్ బేస్ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర గోపాష్టమి సందర్భంగా రైతులతో కలిసి ఆయన గోమాతకు పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి గోమాతకు పిండివంటలను నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాష్టమి సందర్భంగా గోవులకు పూజించడంతో శ్రీకృష్ణుని అనుగ్రహం కలుగుతుందని అన్నారు. పూర్వము గోమాతలకు ఆరాధ్య దైవంగా భావించే శ్రీకృష్ణునికి గోమాతలను పూజించడం వల్ల గోకులంలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించడం జరిగిందని తెలిపారురైతులకు గోమాతకు పూజలు నిర్వహిస్తే అష్టైశ్వర్యాలు కలుగుతాయని అన్నారు. అనంతరంరైతులతో కలిసి దేవాలయం చుట్టూ గోమాతతో ప్రదక్షిణలు చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ ఉపాధ్యక్షు తంగా ఈశ్వర్ సంఘం సభ్యులు జంగిటి శ్రీనివాస్, కాట్రే నరసింహులు, తాడేపల్లి రవి, వెంకటప్ప, బి రఘు అంజిలు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా సైకిల్ ర్యాలీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినివ్వాలి






నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 ( నిజం చెపుతాం)పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలో గురువారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారుజిల్లా పోలీస్ పరేడ్ మైదానం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ సావర్కర్ చౌరస్తా, సత్యనారాయణ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా సాగి, చివరగా ఎస్పీ కార్యాలయం వరకు చేరుకుంది. ఎస్పీ, యువత, విద్యార్థులు, చిన్నారులు, పోలీసులు, ప్రజలతో కలిసి సైక్లింగ్ చేస్తూ, "జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్" అంటూ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి రోజు సైక్లింగ్ చేయడం వల్ల శరీర దృఢత్వం పెరగడమే కాకుండా, ఆరోగ్యంగా ఉంటే విధుల్లో మరింత సమర్థతతో రాణించవచ్చు అని తెలిపారు. పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా ఈ సైకిల్ ర్యాలీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినివ్వాలి అని ఎస్పీ పేర్కొన్నారు.అమరవీరుల సేవలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రజలకు, విద్యార్థులకు, పోలీస్ సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ ర్యాలీలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, సీఐ శివశంకర్, ఆర్ఐ నరసింహ, ఎస్సైలు వెంకటేశ్వర్లు, నరేష్, శివశంకర్, శ్వేత, శిరీష, కృష్ణ చైతన్య, పి ఈ టి రమణ, యోగ సభ్యులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్ టీవీ మీడియా విలేకరి శ్రీనివాస్ ని పరామర్శించిన బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



నేరడిగొండ అక్టోబర్ 30,(నిజం న్యూస్, ప్రతినిధి): నేడు నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామానికి చెందిన ఎన్ టివి మీడియా విలేకర్ రమణవేణి శ్రీనివాస్ ఇటీవలే ప్రమాదవశాత్తు గాయపడిన విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ రోజు వారి ఇంటికెళ్ళి పరామర్శించి, ఆరోగ్యక్షేమాల గురించి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయన వెంట నేరడిగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆడే వసంత్ రావు, కుమారి పాక్స్ చైర్మన్ మందుల రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, మురళి గౌడ్, సార్ల లస్మన్న, జి సంతోష్, నరేష్, బొజ్జ రాజేశ్వర్, చిలకయ్య, యండి సద్దాం తదితరులున్నారులి

# నిర్మల్ జిల్లా స్థాయి కరాటే జట్ల ఎంపిక




అక్టోబర్ 30( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా పాఠశాల క్రీడా సమైక్య ఆధ్వర్యంలో (%ఖ%-14) బాల, బాలికల జిల్లాస్థాయి కరాటే జట్ల ఎంపిక సిర్గాపూర్లోని ఫ్లేర్ హై స్కూల్లో ఆదివారం నిర్వహించబడుతుంది. ఈ ఎంపిక కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖాధికారి డి.భోజన్న, ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ.రవీందర్ తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు తమ పాఠశాల నుండి బోనాఫైడ్, ప్రస్తుత తరగతి సర్టిఫికెట్, జనన సర్టిఫికెట్, గత సంవత్సరం ప్రోగ్రెస్ కార్డ్, ఆధార్ జిరాక్స్ కాపీలు తీసుకురావాలి. ఉదయం 9 గంటలలోపు క్రీడాకారుల వేయింగ్ పూర్తి చేయబడుతుంది. ప్రతి పాఠశాల నుండి ఉత్తమ 3 మంది బాలురు, 3 మంది బాలికలు మాత్రమే పాల్గొనాలి. ఈ ఎంపిక కార్యక్రమానికి కన్వీనర్ ఫ్లేర్ హై స్కూల్ ప్రిన్సిపల్ సాయి కిరణ్ (8977864752), ఆర్గనైజర్లు యూఆర్ఇ శ్రీకాంత్ (9603869993), వై.సాయి కిరణ్ (8555836057) గా తెలిపారు. ఎస్జీఎఫ్ కార్యదర్శి (9951198890) సమన్వయం చేస్తారు.

# నిర్మల్ పోలీసింగ్ లో మహిళా మైలురాయి బ్లూ కోర్టు, డయల్ 100 కి సత్వర స్పందన





**- నారి శక్తి కార్యక్రమంలో భాగంగా డయల్ 100 స్పందన**

అక్టోబర్ 30 : (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) పోలీస్ అధికారి డా. జానకి షర్మిల ఐపీఎస్ నాయకత్వంలో నిన్న 29.10.2025 న నారిశక్తి కార్యక్రమం మరింత బలోపేతంగా ప్రభావవంతంగా కొనసాగింది. ప్రతీ బుధవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో పెట్రోలింగ్ చేస్తూ వచ్చిన డయల్ 100 కాల్స్ కు స్పందించి వెంటనే స్ బాధితుల సమస్యలను పరిష్కరించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి, ట్రాఫిక్ నియమాల ను ప్రాముఖ్యత, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, నేరం హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వంటి విషయాలపై ప్రజలను చైతన్యపరిచారు. గ్రామాల్లో విలేజ్ పోలీసింగ్ లో భాగంగా కల్తీ కల్లు, గంజాయి వాడకం, అక్రమ రవాణాపై ప్రజలకు జాగ్రత్తలు సూచించారు. అనంతరం వాహన తనిఖీలు నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు. ఈ నారిశక్తి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళా పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# 2026 సంవత్సరానికి జిల్లా స్థాయి యువజనోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు

**- జిల్లా స్థాయి యువజనోత్సవాలకు ఏర్పాట్లు ప్రారంభం**

అక్టోబర్ 30 :(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)2026 సంవత్సరానికి జిల్లా స్థాయి యువజనోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. యువతలో దాగిన ప్రతిభను వెలికితీయడం, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా నవంబర్ 4న తెలంగాణ రాష్ట్ర యువజనోత్సవాలకు ఎంపికలు ప్రారంభమవనున్నాయి. 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులు, యువతులు ఈ పోటీలలో పాల్గొనవచ్చు. జిల్లా స్థాయిలో ఎంపికైన విజేతలు రాష్ట్ర స్థాయిలో పోటీ చేసే అవకాశం ఉంటుంది. కార్యక్రమాల్లో భాగంగా నృత్యం, పాటలు, కవిత్వం, వ్యాసరచన, పెయింటింగ్, వాద్యవృందం, ఇన్నోవేషన్ ప్రాజెక్ట్ వంటి విభాగాల్లో పోటీలు జరుగుతాయి. ప్రతి విభాగానికి నిర్ణయించిన సమయపరిమితిలో ప్రదర్శనలు ఇవ్వాలి. జిల్లాలో ఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా యువజన మరియు క్రీడాశాఖ అధికారి తెలిపారు.నవంబర్ 4 2025 తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల సోఫీనగర్ నిర్మల్ నందు పోటీలు నిర్వహించడం జరుగుతుంది ఆసక్తి గలవారు హాజరు కాగలరు

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**- బిజెఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

అక్టోబర్ 30 :(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నాణ్యమైన పత్తి పంటకు రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర లభిస్తుందని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. నిర్మల్ పట్టణంలోని కేదార్నాథ్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా, రైతులకు ఇబ్బందులు లేకుండా జరగాలని సూచించారు. రైతులు పండించిన పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారానే అమ్మి, ప్రభుత్వం నిర్ణయించిన తేమశాతం మేరకు క్వింటాకు 8,110 రూపాయల మద్దతు ధర పొందాలని తెలిపారు. ప్రైవేటుకు అమ్మకం వల్ల నష్టపోకుండా, కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని విక్రయాలు జరపాలని సూచించారు. రైతులు పంటను అమ్మిన వెంటనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.పత్తి పంట అమ్మకంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తేమ నిర్ధారణ పారదర్శకంగా జరగాలని, రైతులకు యాప్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. తేమశాతం సరైన పంటకు మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. పత్తి కొనుగోలు ప్రక్రియను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**- పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి**

**- పేద విద్యార్థుల జీవితాలతో చల్లగాటమాడుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దిగంబర్**




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 30 (నిజం చెపుతాం) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని నిర్మల్ జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం గా జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దిగంబర్ అన్నారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దినెక్కారు అన్నారు కదా ఆరు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8150 కోట్ల దాకా స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉందని అన్నారు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివి విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందాము అంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలో ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రంలో బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వార్త చర్చలు జరిపి 1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసింది అన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగా సమస్యలపై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పత్తి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలి

ఇచ్చోడ అక్టోబర్ 30,(నిజం చెపుతాం): మండల కేంద్రంలోని సత్ నంబర్ గ్రామంలో గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షం వలన పంట నష్టపోయింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి రైతులకు ఆదుకోవాలని గురువారం సత్నంబర్ గ్రామస్తులు మాట్లాడుతూ డిమాండ్ చేశారు. సోయాబీన్ మరియు మక్కా పత్తి పంటను కూడా కొనుగోలు చేయాలి కొంటా లేరు రైతులు ఎండబెట్టుకోలేకపోతున్నారు మొక్కలు వచ్చేస్తున్నాయి అతి తొందరగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారుమరి రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సరైన ధరలు పెట్టి ఎటువంటి మై చర్చ చెకింగ్ చేయకుండా ప్రతి డ్యామేజ్ ఉందని రేట్ దించకుండా సరైన రేట్ లో కొనాలని డిమాండ్ చేస్తున్నారు జాదవ్ విక్రమ్ నవ సమాజం యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్ నంబర్ గ్రామస్తులు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## టెంబరేణి పుష్కరగట్టు వద్ద గంగాదేవి విగ్రహ ప్రతిష్ఠా భూమి పూజ

అక్టోబర్ 30 ( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజాం చెపుతాం ) నిర్మల్ జిల్లా టెంబరేణి గ్రామ పుష్కరగట్టు వద్ద గంగాదేవి విగ్రహ ప్రతిష్ఠాపనకు సంబంధించి భూమి పూజ కార్యక్రమం గురువారం ధార్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి ఆధ్యాత్మిక శోభను తీసుకురావాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో విగ్రహ దాత నిమ్మల లలిత శ్రీధర్ రెడ్డి స్వయంగా పూజలు నిర్వహించారు. గంగాపుత్ర సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు భక్తి నిబద్ధతతో పాల్గొన్నారు. గంగాదేవి విగ్రహ ప్రతిష్ఠాపనతో పుష్కరగట్టు పవిత్ర క్షేత్రంగా మారి గ్రామ అభివృద్ధికి కొత్త ఉత్సాహం తెస్తుందనే విశ్వాసం వ్యక్తమైంది. ఆధ్యాత్మికత, ఐక్యత, సంప్రదాయ విలువలను ప్రతిబింబించిన ఈ



కార్యక్రమం గ్రామంలో విశేష చర్చనీయాంశమైంది. పూజ అనంతరం గ్రామస్తులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుని సంతోషం వ్యక్తం చేశారు.

## మానవ దృక్పథంతో నిత్యవసర వస్తువులు మరియు ఐదువేల రూపాయలు తోటి విలేకరుకు అందజేశారు

నిజం చెపుతాం న్యూస్ విలేఖరి నటరాజుకు రూ 5000 నగదు ఆర్థిక సాయంతో పాటు రూ 5000 నిత్యవసర సరుకులు అందించారు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విజయ క్రాంతి టౌన్ రిపోర్టర్ కడారి నటరాజ్ కు ఈరోజు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు రూ 5000 నగదు తో పాటు రూ 5 వేల విలువగల నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు జహరాభి ,కాపు సురేష్ బాబు , సలీం, వెంకటేష్ యాదవ్ ,వి వెంకట్, రవి అను బాబు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అంకెపాక నవీన్ తదితరులు పాల్గొన్నారు



## పాఠశాలలకు సెలవులు ప్రకటించాలి

**-టీజీవీపీ రాష్ట్ర ఆర్గనైజర్ మరియు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 30 (నిజం చెపుతాం)మోంథా తుఫాను ప్రభావంతో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మారుమూల గిరిజన గ్రామాల విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని టీజీవీపీ రాష్ట్ర ఆర్గనైజర్ మరియు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్ గురువారం తెలిపారు. జిల్లా ఉన్నతాదికారులు ఆ దిశగా దృష్టి సారించాలని కోరారు. ఆయన వెంట సతీష్ సురేష్ అన్నారు.



## కొత్తగూడెం పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం





**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు**
**- కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ అక్టోబర్ 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం 3 టౌన్ పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారుఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు, విధి నిర్వహణలో ఉపయోగించే పరికరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా డాగ్ స్క్వాడ్ (పోలీసు జాగిలాలు), అల్లర్ల నియంత్రణకు వినియోగించే స్మోక్ గన్, షెల్స్, బాంబు నిర్వీర్య విభాగం పనితీరును వివరించారు. అలాగే డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, షీ టీం, సైబర్ క్రైమ్ పోలీస్ విభాగం, భరోసా సెంటర్ ప్రాముఖ్యత, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం వంటి వాటి పనితీరును విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరం జరిగినప్పుడు వెంటనే ఫిర్యాదు చేసే విధానాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31 వరకు చేపట్టే కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామని అధికారులు తెలిపారు. పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 3 టౌన్ సీఐ శివప్రసాద్, 1 టౌన్ సీఐ కరుణాకర్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, భరోసా సెంటర్ ఎస్సై అరుణ, షీ టీం ఆర్ఎస్సై రమాదేవి, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం అధికారులు, డాగ్ స్క్వాడ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లిబోథ్ అడవి రేంజ్ పరిధిలో పులి సంచరిస్తోంది జాగ్రత్త

**- ఎఫ్ ఆర్ ఓ, టి.ప్రణమ్**

నేరడిగొండ అక్టోబర్ 30) నిజం న్యూస్, ప్రతినిధి):-బోథ్ రేంజ్ పరిధిలో పెద్ద పులి సంచరిస్తున్నదని గ్రామాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని బోథ్ ఆటవీ అధికారి, టి. ప్రణయ్ హెచ్చరించారు. గత కొంత కాలంగా అటరే క్షేత్రం పరిధిలో పెద్దపులి సంచరిస్తున్న విషయం అందరికి తెలిసిందినని కావున ఈ ఎవరు కూడా అటవీ ప్రాంతంలో వెళ్ళ వద్దన్నారు. పశువుల కాపరులు కూడా అటవీ ప్రాంతాలకు వెళ్ళి వద్దన్నారు. రైతులు వ్యవసాయ కూలీలు పులి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గురువారం ఈ పెద్దపులి సంచరించిన చి%శీ%తల్ బోరి అటవీ



ప్రాంతాన్ని పరిశీలించిన తరువాత పులి ఉండన్ను నిర్ధారించారు. ప్రస్తుతం పత్తి సీజన్ కావడంతో వ్యావసాయ కూలీలు పత్తిని తీసేందుకు వెళ్ళవారని, అలాంటి వాళ్ళ ముఖానికి వెనుక భాగంలో చెదురు మాస్క్ లు ధరించాలని, ఉదయం పూట వెళ్ళి సాయంత్రానికి ముందు ఇంటికి వెళ్ళి పోవాలని విజ్ఞప్తి చేశారు.రైతులు, వ్యవసాయకూలీలు, పశువుల కాపరులు ఎవ్వరూ ఉంటే ఒంటరిగా అడవుల్లోకి గాని, పంటపొలాల్లోకి గాని వెళ్ళేవద్దని గుంపులు, గుంపులుగా వెళ్ళాలని అలాగే తిరుపులు చేస్తూ వెళ్ళాలని సూచించారు. అదే విధంగా ఎవరైనా విద్యుత్తుగాని, విష ప్రయోగం చేసేను వారి పట్ల కఠినంగా వ్యవహరించ వలసి వస్తుందని హెచ్చరించారు .

## సుర్దేపల్లి గ్రామంలో తుఫాను కారణంగా దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలిన

**- నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు.**

పాలేరు, సుర్దేపల్లి. అక్టోబర్ 30 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామంలో తుఫాను కారణంగా గత రెండు రోజులు కురుస్తున్న వర్షానికి గ్రామంలో పలు రైతుల వరి పంట పొలాలు కోతకు వచ్చే సమయానికి పూర్తిగా నీట మునిగి, ఎందుకు పనికి రాకుండా పాసిపోయి, ఆరు కాలలు రాత్రి అనక, పగలనకా, కష్టపడి పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి ఉగ్రరూపానికి పంట పొలాలు పూర్తిగా ఇలా దెబ్బ తినటం, రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న సందర్భంలో, సుర్దేపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరిడేపల్లి రామారావు, మాజీ సర్పంచ్ కూసుమంచి వెంకటేశ్వరరావు , ఆధ్వర్యంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు ప్రభుత్వ అధికారులతో ప్రత్యేకంగా వచ్చి దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇక్కడ జరుగుతున్న, జరిగిన



పరిస్థితిని కనులారా చూసి ఎంతో భావోద్వేకంగా మాట్లాడుతూ, నా సాయి శక్తుల నష్టపోయిన పంటకు ప్రభుత్వం ద్వారా ఎలాంటి సహాయ సహకారాలు ప్రకటించినా, ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి ఇక్కడ పరిస్థితిని పూర్తిగా వివరించి రైతులకు న్యాయం చేకూర్చేలా ప్రయత్నం చేస్తానని వారికి హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో నెలకొండపల్లి ఎమ్మార్వో, ఎండిఓ, అగ్రికల్చర్ ఏవో, మరియు ఏడి, ఏఈఓ, పంచాయతీ సెక్రటరీ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అడెల్లి పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు ఏర్పాట్లు పూర్తి





అక్టోబర్ 30 :(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని ప్రసిద్ధి చెందిన అడెల్లి మహాపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన నవంబర్ 07న నిర్వహించనున్నారు. నవంబర్ 03 నుండి 07 వరకు భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు జరుగనున్నాయని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ పరిసరాలు, విగ్రహ ప్రతిష్ఠాపన ఏర్పాట్లను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రం, మహారాష్ట్ర రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి భక్తులు విశేషంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా, మండల బీజేపీ నాయకులు, అడెల్లి పోచమ్మ కమిటీ సభ్యులు అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ అన్నదాతల పాలిట శాపం





**-వేలాది ఎకరాల... పంట నష్టం.**
**-అయోమయంలో.. అన్నదాతలు..**



చర్ల అక్టోబర్ 30 (నిజం చెపుతాం) బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాన్ వాయుగుండం గా మారి అన్నదాతల పాలిట శాపంగా మారింది. రెండు రోజులుగాఅల్ల కొల్లోలం సృష్టిస్తోంది. వీదురు గాలులతో ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వానలకు పంట పొలాలు నేలమట్టమవుతున్నాయి వరి పత్తి మిర్చి. పంటలకు భారీ నష్టం వాటిల్లింది. పత్తి తీతకు వచ్చిన సమయంలో మొంథా తుఫాన్ కారణంగా పత్తి రాలిపోయి రంగు మారే పరిస్థితి ఏర్పడడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. చేతికందొచ్చిన వరి పంట నేలమట్టం మై. ధాన్యం రాలిపోతుంది. మిర్చి మొక్కేత వేసి తేరుకొని గుబురు వచ్చే సమయంలో తుపాన్ కు భారీ గా ఈదరగాలులు రావడంతో మిర్చి పంటపొలాలు నేలమట్టమైతున్నాయి. అక్టోబర్ నెలలోనే మూడుసార్లుగా వచ్చిన తుఫానులకు రైతన్నలు దెబ్బ మీద దెబ్బ పడి దిక్కుతోచని స్థితిలో వున్నారు తెచ్చిన అప్పులు తీర్చేది ఎట్లా అంటూ రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక ఎకరం. పత్తి వరి పంటకు పెట్టుబడి ఏభైవేలు. ఎ కరం మిర్చి పంటకు ఇప్పటికే రూ.ఎనభై వేల నుండి లక్ష రూపాయల వరకు పెట్టుబడులు పెట్టామని రైతు లు తెలిపారు. తుఫాన్ ఇంకా కొనసాగితే రైతుల పరిస్థితి అంధకారమే.. ఆత్మహత్యలే శరణ్యం అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం స్పందించి పంట పొలాలు సర్వే నిర్వహించి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మండల రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు

## మణుగూరులో గంజాయి స్వాధీనం

**- చైతన్య" కార్యక్రమంతో ప్రజల్లో అవగాహన పెరిగింది**
**- మణుగూరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి**
**- సీఐ నాగబాబు ఎస్ఐలు నగేష్, శ్రావణ్ కుమార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు అక్టోబర్ 30 (నిజం చెపుతాం) మణుగూరు మండలంబీభద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న "చైతన్య డ్రగ్స్‌పై యుద్ధం" కార్యక్రమం ప్రభావంతో ప్రజల్లో మాదకద్రవ్యాలపై అవగాహన పెరుగుతోంది. ప్రజలిచ్చిన సమాచారం ఆధారంగా మణుగూరులో పోలీసులు పెద్దఎత్తున చర్యలు చేపట్టి గంజాయి నిల్వ చేసిన ఘటనను బయటపెట్టారు.మణుగూరు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గల చల్లా శ్రీనివాస్ (%ా/శీ% నరసయ్య) ఇంట్లో గంజాయి ఉందని సమాచారం అందడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఎస్పీ



పర్యవేక్షణలో, ప్రభుత్వ సాక్షుల సమక్షంలో నిన్న (29.10.2025) సాయంత్రం ఐదు గంటల సమయంలో సోదాలు నిర్వహించారు.సోదాల సందర్భంగా మొత్తం 3.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో శ్రీనివాస్ తన అన్నకొడుకు చల్లా సతీష్ మరియు అతని స్నేహితుడు రేపాకుల సాగర్ కలిసి సీలేరు ప్రాంతం నుండి గంజాయి తెచ్చి విక్రయిస్తారని వెల్లడించాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశంతో గంజాయి నిల్వ ఉంచినట్లు ఆయన ఒప్పుకున్నాడు.ఈ ఘటనపై చల్లా శ్రీనివాస్, చల్లా సతీష్, రేపాకుల సాగర్‌లపై కేసు నమోదు చేయబడింది. శ్రీనివాస్‌ను ఈరోజు రిమాండ్‌కు తరలించగా, చల్లా సతీష్ మరియు సాగర్‌లను ములుగు జిల్లా పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఈ కార్యక్మరమంలో మణుగూరు పోలీస్ స్టేషన్ సీఐ నాగబాబు ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఫర్నిచర్ అసిస్టెంట్ మూడు నెలల రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్

**- భద్రాద్రి కొత్తగూడెం యువతకు జిల్లా కలెక్టర్ పిలుపు**
**- నవంబర్ 6న కలెక్టరేట్‌లో డ్రాయింగ్‌పై టెస్ట్**
**- ఈ రెండవ విడత బ్యాచ్‌కు రిజిస్ట్రేషన్, వసతి మరియు భోజనం ఏర్పాటు**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ అక్టోబర్ 30 నిజం చెపుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫర్నిచర్ అసిస్టెంట్ మూడు నెలల రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ఉపాధి పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం జిల్లా యువతకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ పిలుపునిచ్చారు.దీనికి గాను నవంబర్ 6న కలెక్టరేట్‌లో డ్రాయింగ్‌పై టెస్ట్ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా యువత ఫర్నిచర్ ప్రొడక్షన్, ఇన్‌స్టలేషన్ మరియు మెషిన్ ఆపరేషన్ రంగాల్లో నైపుణ్యం సాధించి స్థిరమైన ఉద్యోగ అవకాశాలు పొందగలరని ఆయన చెప్పారు. జిల్లాలో ఇప్పటికే మొదటి విడతలో 8 మంది గిరిజన యువత ఎన్ ఎస్ టి ఐ, ఎఫ్ ఎఫ్ ఎస్ సి, హైదరాబాద్‌లో శిక్షణ పూర్తి చేశారని, వారు ₹15,000 వేతనంతో అప్రెంటిస్‌గా ఉన్నారని తెలిపారు.ఇప్పుడు ఈ కార్యక్రమం ద్వారా రెండవ విడతకు 20 మంది అభ్యర్థులు ఎంపిక చేయబడనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఒక బ్యాచ్ తరువాత మరో బ్యాచ్‌కు శిక్షణ ఇవ్వనున్నట్లు కూడా తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నవంబర్ 5 లోపు ఈ క్రింది గూగుల్ ఫారం ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. డ్రాయింగ్‌పై టెస్ట్ నవంబర్ 6, 2025 న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించబడుతుందని,ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ నవంబర్ 15, 2025 నుండి ఎన్ ఎస్ టి ఐ, ఎఫ్ ఎఫ్ ఎస్ సి హైదరాబాద్‌లో ప్రారంభమవుతుందని తెలిపారు.అభ్యర్థుల అర్హతలు- కనీసం 10వ తరగతి ఉత్తీర్ణత- 18 - 35 సంవత్సరాల వయస్సు- డ్రాయింగ్ టెస్ట్‌లో ఉత్తీర్ణత - ఆధార్, బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డు తప్పనిసరి ఆధార్ మరియు బ్యాంక్ అకౌంట్‌లు అభ్యర్థి మొబైల్ నంబర్‌తో లింక్ అయి ఉండాలి.శిక్షణ పూర్తయిన తర్వాత నెలకు రూ.15,000 నుండి రూ.30,000 వరకు వేతనంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ వివరించారు.రిజిస్ట్రేషన్, వసతి మరియు భోజనం ఏర్పాటుకాగా, రిజిస్ట్రేషన్ ఫీజు జిల్లా యంత్రాంగం తరపున అందించనుండగా, అభిమన్య ఇంటీరియో ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ వర్మ సి ఎస్ ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) పథకం కింద అభ్యర్థుల కోసం హైదరాబాద్‌లో వసతి మరియు భోజన సదుపాయం అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

## గుర్తు తెలియని మహిళ మృతి



పాలకవీడు అక్టోబర్ 30 నిజం చెపుతాం న్యూస్ సూర్యాపేట జిల్లా పాలకవీరు మండలం జానపాడు దర్గా గ్రామం లో అందాజ 50-55 సంవత్సరముల వయస్సు గల గుర్తు తెలియని మహిళ బిక్షాటన చేస్తు ఈ రోజు ఉదయం దర్గా గెస్ట్ హౌస్ దగ్గరలో చనిపోవడము తో జానపాడు దర్గా పంచాయతి సెక్రటరీ %వీ% నాగరాజు ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు స్థానిక ఎస్సై తెలియజేశారు ఇట్టి మహిళ గురించి వివరాలు తెలిసిన యెడల 8712686012, 8712686055 నంబర్ లకు సమాచారం తెలపాలని. పాలక వీడు %ూ×% కోరారు

## రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

నాగారం అక్టోబర్ 30. నిజం చెపుతాం నాగారం మండలములో అకాల వర్షాలతో పంట నష్టపోయినా రైతుల కు నష్ట పరిహారం చెల్లించి అందుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి గురువారం పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. కురుస్తున్న తుఫాను మూలంగా మండల వ్యాప్తంగా వేలాది ఎకరాలలో వరి, పత్తి పంటలు తీవ్రంగా నష్టపోయిందన్నారు. వరి పంటకు ఎకరాకు 30.000 చొప్పున నష్టపరిహారం, పత్తి పంటకు ఎకరాకు 50,000 నష్టపరిహారం చెల్లించాలని అన్నారు.మ్యాచార్ పేరుతో వారాల తరబడి రైతులను కేంద్రాల్లో వేధించడం సరికాదు అని అన్నారు.తేమ శాతాన్ని పెంచి తడిసిన ధాన్యాన్ని సడలింపుతో కొనుగోలు చేయాలని, రైతులకు పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారురైతులు తమ జీవితాధారం అయిన పంటను రక్షించుకోలేని పరిస్థితి నెలకో ని ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి అన్నారు



## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పిఎఫ్ జమ వివరాలు అందజేయాలి:ఐఎఫ్‌టీయూ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు అక్టోబర్ 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంబీ కొత్తగూడెం రీజియన్ పరిధిలో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు 2025 మార్చి వరకు పిఎఫ్ జమ వివరాలు అందజేయాలని, పిఎఫ్ ఆన్లైన్ సేవలు అందుబాటులోకి తేవాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు.

గురువారం సాయంత్రం కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో, గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.డి. నాసర్ పాషా నేతృత్వంలో, ఐఎఫ్‌టీయూ ప్రతినిధులు సీఎం పిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ కనకమ్మ, ఇన్స్పెక్టర్ చిరంజీవిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాసర్ పాషా మాట్లాడుతూ,"కొత్తగూడెం రీజియన్ సీఎం పిఎఫ్ కార్యాలయ పరిధిలోని మణుగూరులో 2022 మార్చి వరకు మాత్రమే పిఎఫ్ జమ వివరాలు కాంట్రాక్ట్ కార్మికులకు అందజేశారు. ఈ సంవత్సరం మార్చి (2025) వరకు జమ వివరాలు ఇప్పటికీ తెలియజేయలేదు. మణుగూరు ఏరియా యాజమాన్యం సంబంధిత వివరాలను ఇప్పటికే కొత్తగూడెం పిఎఫ్ కార్యాలయానికి పంపింది. కాబట్టి దయచేసి వీలైనంత త్వరగా వివరాలు విడుదల చేయాలి,"



అని పేర్కొన్నారు.అలాగే, మణుగూరు ఏరియా స్టోర్స్ విభాగం కాంట్రాక్ట్ కార్మికులకు గత ఐదు సంవత్సరాలుగా పిఎఫ్ జమ వివరాలు తెలియకపోవడం బాధాకరమని, అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల వివరాలు 2025 మార్చి వరకు అందజేయాలని కోరారు.

ఆన్లైన్ పిఎఫ్ సేవలు సక్రమంగా అందుబాటులోకి రావాలని, పిఎఫ్ వాపస్ కేసులు త్వరగా పరిష్కరించాలని, కొత్తగా చేరిన కార్మికులకు వెంటనే పిఎఫ్ నంబర్లు ఇవ్వాలని నాసర్ పాషా విజ్ఞప్తి చేశారు.

సీఎం పిఎఫ్ అధికారులు సానుకూలంగా స్పందించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ కే మా మద్దత్తు: తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ

సోమాజిగూడ, అక్టోబర్ 30(నిజం చెప్తాం): పదేళ్ల నిరంకుశ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడంలో తెలంగాణ ఉద్యమ కారుల పాత్ర చాలా గొప్పదని, అదే సంకల్పంతో మరో మారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దత్తు ఇస్తున్న ప్రతీ తెలంగాణ ఉద్యమ కారునికి ఉద్యమాభివందనాలు తెలుపుతున్నట్లు తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్, గద్దర్ కుమార్తె వెన్నెల తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఉద్యమకారులు ఎటువైపు అన్న అంశంపై చర్చా వేదిక లో జేఏసీ అధ్యక్షుడు రామిరెడ్డి, ప్రఫుల్ కుమార్ లతో కలిసి ఆమె మాట్లాడారు.కళా కారులకు, ఉద్యమకారులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, వారి డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క త్వరలోనే తీరుస్తారని చెప్పిన మాటను గుర్తు చేశారు.న్యాయం జరగాలని, ఒక బీసీ బిడ్డకు టికెట్ ఇస్తే గెలిపించుకునే బాధ్యతను ఉద్యమకారుల జేఏసీ



తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అంటే 75 శాతం పేద ప్రజలే నివసిస్తున్నారని, వారికి కనీస సదుపాయాల కల్పన ఒక్క కాంగ్రెస్తోనే సాధ్యమని అందుకే సోదరుడు నవీన్ యాదవ్ ను గెలిపించాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కోర సాయి రామ్,ప్రధ్యుత్ కుమార్,భాగ్యలక్ష్మి, ఇట్టి ప్రభాకర్ ఓగిరాల సుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ వలన దెబ్బ తిన్న వరి పొలాలను పార్శిలించిన ఏయంసి. ఛైర్మన్

పాలేరు, నేలకొండపల్లి. అక్టోబర్ 30 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో పలు గ్రామాలలో గురువారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ వెన్నేపూసల సీతారాములు మొంథా తుఫాన్ వలన దెబ్బ తిన్న పంట పొలాలను పూర్తిగా పరిశీలించి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ పరిస్థితులల్లో రైతులకు జరిగిన నష్టాన్ని ఎవరు పూడ్చలేరని, వారు ఆరు కాలాలు కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి ఈ తుపాను కారణంగా ఈ పంటలు పూర్తిగా దెబ్బ తినడం చాలా బాధాకరమని, వారు రైతులకు ధైర్యం కల్పించి, రైతులకు కలిగిన నష్టాన్ని ప్రభుత్వం, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం నుండి వచ్చే సహాయ సహకారాన్ని తప్పకుండా రైతులకు వచ్చే విధంగా నా సాయిశక్తిలా ప్రయత్నం చేస్తానని, రైతులు ఎవరు గుండె ధైర్యాన్ని కోల్పోవద్దని రైతులను ఓదారుస్తూ



చెప్పినారు. ఈ కార్యక్రమంలో పంట పొలాలను పార్శిలించిన వారిలో నేలకొండపల్లి తహసీల్దార్, వ్యవసాయ అధికారి ( ఏవో), మండలం అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ), ఎంపీవో, ఏఈఓ, గ్రామ సెక్రటరీలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మాడ్గుల అక్టోబర్ 30 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం ఆవురుపల్లి గ్రామానికి చెందిన గౌని వెంకటయ్య గౌడ్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న 2000 సంవత్సరంలో విద్యను అభ్యసించిన తోటి విద్యార్థులు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం వారు 35 వేల ఆర్థిక సహాయాన్ని అందించి అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన సహచర మిత్రులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాండి పెంటయ్య

మాడ్గుల అక్టోబర్ 30(నిజం చెపుతాం):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పాండి పెంటయ్య, రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల భాస్కర్ యూసఫ్ గూడలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పాండి పెంటయ్య మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అనేక పథకాలను అమలు చేస్తుందని మైనార్టీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ



ప్రభుత్వంపై నిత్యం విమర్శలు చేస్తున్న బిఆర్ఎస్, భాజపా పార్టీల నాయకులకు నవీన్ యాదవ్ గెలుపుతో ముకుతాడు వేయాలని వారు అన్నారు.

## ఈ నెల 31వ తేదీన ఏఐటియుసి 106వ ఆవిర్భవ దినోత్సవం కార్యక్రమం

హుజూర్ నగర్ అక్టోబర్ 30 నిజం చెపుతాం న్యూస్ ఘనంగా జరపండి మేకల శ్రీనివాసరావు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పిలుపు స్వతంత్రానికి పూర్వమే దేశంలో కార్మిక బానిస సంఖ్యల చరమగీతం పాడాలని వారి హక్కుల కోసం పోరాడాలని 1920 వ సంవత్సరంలో ఆవిర్భవించిన ఏఐటియుసి 106వ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా జిల్లా లో ఘనంగా జరపాలని ఆయన పిలుపునిచ్చారు హుజూర్నగర్ సిపిఐ కార్యాలయంలో జిల్లా స్థాయి నాయకుల మీటింగ్ జరిగింది ఈ సమావేశాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగిస్తూ నాటి నుండి నీటి వరకు అనేక హక్కుల సాధన కోసం ఉద్యమించిన ఉద్యమిస్తున్న ఘన చరిత్ర కలిగిన కార్మిక వర్గ నాయకత్వానికి వహిస్తున్న ఏఐటీయూసీ 106వ ఆవిర్భవ దినోత్సవం రేపు అనగా 31వ తేదీన జిల్లాలో ఘనంగా జరపాలని ఆయన పిలుపునిచ్చారు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం కార్మిక వర్గ రక్షణ కోసం ఆవిర్భవించిన ఏఐటీయూసీ మరింత ముందుకు తీసుకుపోవడం కోసం కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం నిర్వహిస్తామని ఆయన



అన్నారుజరిగే ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది ఈనెల 31వ తేదీ అనగా రేపు జరిగే ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే లతీఫ్ జిల్లా నాయకులు ఇందిరాల వెంకటేశ్వర్లు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాలల బంద్ విజయవంతం

మాడ్గుల అక్టోబర్ 30(నిజం చెపుతాం):ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాడ్గుల మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బంద్ ను ఎస్ఎఫ్ఐ నాయకులు విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కురిమిద్ద శివ మాట్లాడుతూ విద్యార్థులకు సుమారుగా 8500 కోట్ల పెండింగ్స్ స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల కావాల్సిన ఉంది,కానీ ప్రభుత్వం మాత్రం తమకు ఎం పట్టనట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు.గత ప్రభుత్వ నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడింది,అందుకే విద్యార్థులంతా ఏకమై గత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారు అని అదేవిధంగా ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుంచి విద్యార్థులకు స్కాలర్షిప్స్ లేకుండా గత ప్రభుత్వం చేసిన తప్పిదమే ఈ ప్రభుత్వ కూడా చేస్తున్నది ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి విద్యార్థుల వైపు చూడాలని అన్నారు..ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు అనిల్,,శివ, కౌశిక్,తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ కమిటి సభ్యుడికి కె.పి డెవలపర్స్ అధినేత ఆశీస్సులు

మాడ్గుల అక్టోబర్ 30 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం నర్సాయపల్లి గ్రామానికి చెందిన చలమల్ల మణెమ్మ, జంగారెడ్డి గార్ల కనిష్ఠ పుత్రుడు, నర్సాయపల్లి కాంగ్రెస్ నాయకుడు ఇందిరమ్మ కమిటి సభ్యులు సురేందర్ రెడ్డి , లావణ్య ( మానస) ల వివాహ వేడుకలు గురువారం మాల్ ఎస్.ఎస్. కన్వెన్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు, కె.పి. డెవలపర్స్ అధినేత కొత్త పాండు గౌడ్ ,మాడుగుల మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు రెడ్డి రెడ్డి ప్రవీణ్ రెడ్డి చలమల రాంరెడ్డి రాజా వర్ధన్ రెడ్డి కడారి జంగయ్య యాదవ్



కడారి పరశురాములు బైకని పర్వతాలు చిక్కుడు వెంకటయ్య బండ రమేష్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం విస్తృత ప్రచారం..

### -పాల్గొన్న మంత్రి జూపల్లి, జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్..

శేరిలింగంపల్లి, అక్టోబర్ 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, మంత్రి జూపల్లి కృష్ణారావు , జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఎర్రగడ్డలో జరుగుతున్న ఎన్నికల ప్రచార కార్యక్రమంలో గడప గడపకు తిరుగుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని, నవీన్ యాదవ్ విజయానికి పూర్తి మద్దతు ప్రకటిస్తూ ప్రచారం చేశారు.ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలని వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ అభివృద్ధికి రూ.200 కోట్ల నిధులను మంజూరు చేసింది. ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు గ్రేటర్ హైదరాబాద్ రూపురేఖలను మార్చుతున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జిల్లా కాంగ్రెస్





నాయకులు, మహిళా కాంగ్రెస్, యువత కాంగ్రెస్ కార్యకర్తలు, పలువురు పార్టీ అభిమానులు ఘనంగా పాల్గొని, కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ విజయానికి ఉత్సాహభరితమైన మద్దతు ప్రకటించారు.

## అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి

### - తేమతో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలి.....
### - బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంబల్ల జంగయ్య గౌడ్..

మాడ్గుల అక్టోబర్ 30 (నిజం చెపుతాం):ప్రజా పాలన అంటు ఊక దంపుడు ప్రచారం చేయకుండా పీకల లోతు కష్టాల్లో ఉన్న రైతన్నలను ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వర్షాలతో పంట నష్టపోయిన వివరాలను సేకరించి పత్తికిహావికరాకు 30 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని మాడుగుల తాజా మాజీ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబల్ల జంగయ్య గౌడ్ డిమాండ్ చేశారు. గురువారము ఆయన మాడుగులలో మాట్లాడుతూ ఈ ఏడు దసరా వరకు అడపాదడప పడిన వర్షానికి పత్తి వరిచేలు ఓ మోస్తరుగా ఉండగా దసరా నుంచి నేటి వరకు రోజువారిగా కురిసిన వర్షాల వల్ల పత్తి పంటలకు ఎర్ర గుమ్మడి తెగులు సోకడంతో పత్తి దిగుబడి ఆశాజనకంగా రాకున్నా పెట్టుబడులకు డోకా లేదనుకున్న తరుణంలో తుఫాన్ వానతో పత్తి చేలు నీట మునగడంతో పాటు



పలిగిన పత్తి తడిసి ముద్దయిందని కాయలు మురిగిపోయాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపి సీసీఐ ద్వారాపత్తి కి తేమ శాతం చూడకుండా క్వింటాలుకు పదివేల రూపాయలు ఇవ్వాలని, వరి కొనుగోలు కేంద్రాలలో గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ను వెంబడే రైతుల అకౌంట్లో వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వము రైతన్నలకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని అటకెక్కించకుండా అమలు చేయాలని, రైతుబంధును ప్రతి రైతుకు ఇవ్వాలని అలాగే కౌలు రైతులను ఆదుకునే అందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని లేని పక్షంలోహరైతన్నలకు మద్దతుగా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలతో పాటు నిరాహార దీక్షలను చేపడతామని ఆయన హెచ్చరించారు.

## అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ స్నాతకోత్సవ్ 2025" గ్రాడ్యుయేషన్ వేడుక..

శేరిలింగంపల్లి, అక్టోబర్ 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - వాణిజ్యం , నిర్వహణ విద్యలో ప్రముఖ పేరున్న అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ తన వార్షిక గ్రాడ్యుయేషన్ వేడుక, స్నాతకోత్సవ్ 2025, ను హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం 2022%-%2025 గ్రాడ్యుయేషన్ బ్యాచ్, అధ్యాపకులు కుటుంబాలకు గర్వకారణంగా నిలిచిందనీ నిర్వాహకులు తెలిపారు. ఏజిఐ ఛైర్మన్ డాక్టర్ అవినాష్ బ్రహ్మదేవర మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్లు పట్టుదల, ఆవిష్కరణ, సమగ్రతతో నాయకత్వం వహించాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి, విశిష్ట అతిథిగా సిఎంఎ ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ గడ్డం నరేష్ రెడ్డి లు హాజరయ్యారు. వివిధ శాఖలు, రంగాలలో టాపర్లకు బంగారు పతకాలు ప్రదానం చేశారు. కె. మేఘవర్ష రెడ్డి ఓవరాల్ టాపర్ అవార్డు అందుకున్నారు, తరువాత స్థానాల్లో ప్రొద్దుటూరి తనుశ్రీ,




శాలిని, మేఘనా సర్దివాల్ లు ఉన్నారు.

2 వేల మందికి పైగా గ్రాడ్యుయేట్లు తమ వృత్తిపరమైన ప్రయాణాలలోకి అడుగుపెట్టడంతో వేడుక ముగిసిందనీ , నైతిక భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వాణిజ్య నిపుణులను పెంపొందించడంలో ఏజీఐ నిబద్ధతను పునరుద్ఘాటించిందనీ ఈ సందర్భంగా తెలిపారు.

## నీట మునిగిన పంటలను,తడిసిన మక్కలు పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి





బయ్యారం:అక్టోబర్.30.(నిజం చెపుతాం)మండల వ్యవసాయ అధికారి కే.రాజు,వ్యవసాయ విస్తరణాధికారులు మండలంలోని బయ్యారం,జగ్గుతండా,నామాలపాడు,కోటగడ్డ, పందిపంపుల గ్రామాలలో ప్రాథమిక పంట నష్టాన్ని అంచనా వేయుటకు గురువారం గ్రామాల్లో పర్యటించారు.పాకాల వాగు,పందిపంపుల వాగు పరిసర ప్రాంతాల్లోని వరి పంటలు నీట మునిగినట్లు తెలిపారు.మొత్తం 2,488 ఎకరాల వరి పంట 1,639 మంది రైతులకు చెందినది, 192 ఎకరాల పత్తి పంట 154 మంది రైతులకు చెందినదిగా గుర్తించినట్లు తెలిపారు.ప్రాథమిక పంట నష్టం గుర్తించి వ్యవసాయ కమిషనరేట్‌కు నివేదించనున్నట్లు పేర్కొన్నారుఈ సందర్భంగా అధికారులు రైతులను కలసి,తుఫాన్ విపత్కర పరిస్థితి గురించి వివరిస్తూ,రైతులను ఓదార్చి వ్యవసాయ శాఖ సంచాలకుల కార్యాలయం నుండి అనుమతి లభించిన వెంటనే క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా పూర్తి స్థాయి పంట నష్టం లెక్కింపు (ఎన్యుమరేషన్) చేపడతామని,అర్హులైన రైతులకు పంట నష్ట పరిహారం అందచెయ్యడం జరుగుతుందని మండల రైతులకు ఏఓ రాజు హామీ ఇచ్చారు. రహదారులపై మొక్కజొన్న పంటను ఆరబెట్టుకుంటున్న రైతులతో మాట్లాడి,పంటను వర్షం నుండి రక్షించుకునే విధంగా టార్పాలిన్‌లతో కప్పి సురక్షితంగా ఉంచాలని సూచించారు.బయ్యారం పెద్ద చెరువు ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.ప్రస్తుతం పరిస్థితి సజావుగా ఉందనీ,అలిగేరు పూర్తిగా నియంత్రణలో ఉందనీ తెలిపారు.మండలంలోని రైతులు ప్రస్తుత వర్షాలు,తుఫాన్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు నాగరాజు,తేజస్విని,ఫయాజ్,అఖిల్, రైతులు భాస్కర్ రెడ్డి,వెంకటనారాయణ, పగడాల శ్రీనివాస్,వన్నం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నాయిని శ్రీనివాస్ రెడ్డి దీక్షకు బిఆర్ఎస్ పార్టీ నాయకుల సంఘీభావం



బయ్యారం:అక్టోబర్,30.(నిజం చెపుతాం)బయ్యారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా గణేష్ ఆధ్వర్యంలో బయ్యారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు సెంటర్లో నాయిని శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బయ్యారం టౌన్ ప్రెసిడెంట్ పై సొంత పార్టీకి చెందిన రౌడీ మూకలు హత్యాయత్నంలో భాగంగా దాడి చేసిన సందర్భంలో ఐదుగురుపై అయినటువంటి హత్యాయత్నం కేసులో కూడా ఈనాటికి పోలీసులు అరెస్టు చేయకపోవడం విడ్డూరంగా ఉంది ఇది ఎవరి మెప్పు కోసం..ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ప్రజలను కన్నుకు రెప్పలా కాపాడే పోలీస్ యంత్రాంగమే దాడులు నిర్వహిస్తున్న రౌడీ మూకలకు వత్తాసు పలకడం అన్యాయమైన చర్య అని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు..దీనికి ప్రత్యక్ష సాక్షమే అధికార పార్టీ నాయకులపై దాడి, దీక్ష శిబిరాలు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సుమారు రెండు సంవత్సరాలు పూర్తి కాకముందే బయ్యారం మండలంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని రౌడీ మూకలు రాజ్యమేలే ఎటువంటి పరిస్థితి తీసుకోవలసినప్పటికీ బయ్యారంలో సామాన్యులపై జరిగే అత్యాయత్నాలు, దాడులు, ఫ్యాక్షనిజాన్ని ప్రేరేపించే విధంగా బయ్యారం మారుతుందని ఆవేదన చెందుతున్నాము.

గతంలో ఎన్ని రకాల పార్టీలు ఉన్నా నక్సలిజం ఉన్న స్వేచ్ఛ వాతావరణంలో ప్రజలు జీవనం కొనసాగించారు..కానీ ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో తప్పుచేసి, అక్రమాలు చేసి, అన్యాయాలు చేసి, మోసాలు చేసి మేము చేసిందే రైట్ అనే విధంగా భయభ్రాంతులకు అధికారాన్ని అడ్డుపెట్టుకొని అహంకారపూరితమైన రౌడీయిజాన్ని బయ్యారంలో కొనసాగిస్తుంటే ప్రభుత్వంలో భాగమైనటువంటి పోలీస్ వ్యవస్థ బయ్యారంలో ఉన్నట్ల లేనట్లా...?? అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రతిపక్ష పార్టీలో ఉన్న వారిని గాని, సామాన్య వ్యక్తులను గాని అతి చిన్న విషయాల పైన స్టేషన్ కు పిలిపించి వారిపై చట్టపరమైన చర్యలకు ఏమాత్రం సమయం కూడా ఇవ్వకుండా చేసేటువంటి పోలీసు వ్యవస్థ వీరిని కాపాడే ప్రయత్నం ఎందుకు చేస్తున్నట్టు..?

ఎవరి మెప్పు కోసం చేస్తున్నట్టు...?కాబట్టి మీ యొక్క డ్యూటీలను గాని , చట్టం యొక్క విధానాన్ని గాని అనుసరించి ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేయాలని ఈ విధంగా నాయిని శ్రీనివాస్ రెడ్డి మరియు చల్ల గోవర్ధన్ ఇంకా కొంతమంది మిత్రులు వీరందరిపై దాడి చేసినటువంటి రౌడీ మూకల ను తక్షణమే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలందరి తరపున బిఆర్ఎస్ బయ్యారం మండల పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ,బానోత్ మురళి కృష్ణ,బానోత్ లక్ష్మణ్ నాయక్,రెపాకుల వెంకన్న,, సింగారం శ్రీను, జర్పుల శ్రీను, జగన్, రాము,కీర్తి ఉదయ్,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి

### - నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో పర్యటన చేసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు..

తొర్రూరు అక్టోబర్ 30(నిజం చెప్పుతాం) నిన్న వర్షంలో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తీవ్రంగాప్రచారం నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , నేడు భారీ వర్షాల నేపథ్యంలో తన నియోజకవర్గ ప్రజల భద్రతపై దృష్టి సారించారు. మొంథ తుఫాన్ ప్రభావంతో మహబూబాబాద్, జనగామ జిల్లాలలో విస్తారంగా వర్షాలు కురుస్తుండగా పాలకుర్తి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిని, చెరువులు పొంగి నీరు రోడ్లపైకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంటనే అధికారులను వెంటబెట్టుకొని పలు మండలాల్లో పర్యటించారు. ముఖ్యంగా తొర్రూరు మండలం లోని తొర్రూరు అమ్మాపురం, గుర్తూరు, రహదారి వద్ద వర్షపు నీరు రోడ్డు మీదుగా ప్రవహిస్తూ రాకపోకలకు అంతరాయం కలిగించడంతో వారు స్వయంగా



అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు.ఎమ్మెల్యే గారు రోడ్డు పరిస్థితిని సమీక్షించి, అధికారులతో మాట్లాడి నీరు తగ్గే వరకు ఆ మార్గంలో వాహన రాకపోకలను నిలిపివేయాలని సూచించారు. ప్రజలు ప్రమాదాలను నివారించేందుకు అప్రమత్తంగా ఉండాలని, అవసరం ఉంటే మాత్రమే బయటకు రావాలని విజ్ఞప్తి చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. మొంథ తుఫాన్ ప్రభావంతో మన నియోజకవర్గంలో పలు ప్రాంతాలు నీటమునిగాయి. ప్రజల భద్రతే ప్రథమ కర్తవ్యం. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి పర్యవేక్షణ చేయాలి. ఎక్కడైనా రోడ్లు తెగిపోయినా, చెరువులు పొంగిపోయినా వెంటనే రిపోర్ట్ ఇవ్వాలి. ప్రజలు భయపడకుండా, అయితే అప్రమత్తంగా ఉండాలి. వర్షాల తీవ్రత తగ్గే వరకు ఇళ్లలోనే ఉండి సురక్షితంగా ఉండాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అని తెలిపారు.అదే విధంగా వర్షాల కారణంగా రైతులు, విద్యార్థులు, వృద్ధులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు చదువు పై ఆసక్తి పెంచేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి(నిజం న్యూస్)అక్టోబర్ 30: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబర్ లో మధ్యాహ్న భోజనం, ఆధార్ నమోదు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ముఖ గుర్తింపు హాజరు, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, ఆహార నాణ్యత తనిఖీలు, పిఎం శ్రీ పనులు పురోగతి, భవిత తదిరత కార్యక్రమాలపై గురువారం విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, హాజరు, మధ్యాహ్న భోజన పథక అమలు, డిజిటల్ విద్య, ఫలితాల విశ్లేషణ వంటి అంశాలపై అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు క్రమం తప్పక పాఠశాలలు తనిఖీ చేయాలని అట్టి అంశాలపై నివేదికలు పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. యూ డైస్ నివేదిక ప్రకారం 26 బాలురు, 13 బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవని, అలాగే 24 బాలురు,14 బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉపయోగకరంగా లేవని ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. ఇట్టి పాఠశాలలకు ప్రతిపాదనలు ఇవ్వాలని గత సమావేశంలో చెప్పానని ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ రెండు రోజుల్లో నివేదికలు ఇవ్వాలని ఈడబ్ల్యూఐడిఓసి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాజరును రోజువారీగా పర్యవేక్షించాలన్నారు. ప్రాథమిక స్థాయి నుంచే పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచేలా టీచర్లు ప్రత్యేక పాఠశాల కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా మారేలా విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత పెంపొందించాలని ఆయన సూచించారు. పాఠశాలలు నిర్వహణ ఖర్చులకు ధృవీకరణ నివేదికలు నివ్వాలని ఆదేశించారు. తన పర్యటనలో కంప్యూటర్స్ పరిశీలిస్తున్నానని చాలా చోట్ల పనిచేయడం లేదని మరమ్మతులు నిర్వహించి విద్యార్థులకు ఉపయోగంలోకి తేవాలని స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్, ఈడబ్ల్యూఐడిసి ఏఈ జీవన్, అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా.లిభారత్ ఏక్త దివాస్

జడ్చర్ల అక్టోబర్ 30 (నిజం చెపుతాం)సర్దార్ వల్లభాయ్ పటేల్ 15వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం 8 గంటలకు జడ్చర్ల నేతాజీ చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వరకు 2కె రన్ ఫర్ యూనిటీ..(రన్ ఫర్ యూనిటీ.)కార్యక్రమం జడ్చర్ల పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహింపబడుతుంది. కావున మండల ప్రజలకు ప్రజా ప్రతినిధులకు యువకులకు విద్యార్థులకు మరియు ఇతర అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జాతీయ ఐక్యతకు సాంకేతికంగా భాగస్వాములు కావాల్సిందిగా కోరుతున్నాము



# మొంథా తుపాన్ ప్రభావంతో విద్యుత్ వ్యవస్థ దెబ్బతింది

**- క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి అక్టోబర్ 30(నిజం న్యూస్)మొంథా తుపాను ప్రభావంతో నిన్న కుండపోత వర్షాలు కురవడంతో ఎన్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ స్థంబాలు, లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి గారు తెలిపారు.విద్యుత్ సరఫరా పరిస్థితులను, పునరుద్ధరణ చర్యలను స్వయంగా పరిశీలించడానికి నర్సంపేట డివిజన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఇంజినీర్లు, సిబ్బందితో నేరుగా మాట్లాడి, ఫీడర్లు మరియు సబ్‌స్టేషన్ల ప్రస్తుత స్థితిని తెలుసుకున్నారు.విద్యుత్ అంతరాయం జరిగిన ప్రాంతాల్లో అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ



పనులు చేపట్టాలని సూచించారు. బ్రేక్‌డౌన్ బృందాలు రాత్రింబవళ్ళు కృషి చేస్తూ విద్యుత్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు.అలాగే ప్రజలకు సూచిస్తూ, "ఎటువంటి విద్యుత్ సమస్యలైనా వెంటనే 1912 నంబర్‌కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలి" అని తెలిపారు.

# నీటి గుంతలో పడి బాలుడు మృతి

మిడ్జిల్ అక్టోబర్ 30 (నిజం చెపుతాం) మిడ్జిల్ మండలం బోయిన్ పల్లి గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. నీటి గుంతలో పడి బాలుడు మృతి,,,,, కరెంటు ఫోల్ కోసం తీసిన గుంతను విద్యుత్ అధికారులు పూడ్చకుండా నిర్లక్షంగా వ్యవహరించడంతో వర్షపు నీరు గుంతలో నిలువ ఉండడం జరిగింది.. బోయిన్పల్లి గ్రామానికి చెందిన పిట్టల రామకృష్ణ కుమారుడు వయసు మూడు సంవత్సరాలబాలుడు ఆడుకుంటూ వెళ్లి నీటి గుంతలో పడి మరణించాడు,,





# ఏఐటీయూసీ105వ ఆవిర్భావ దినోత్సవం

**- వారం రోజులపాటు ఘనంగా నిర్వహణ..**



రామగుండం అక్టోబర్ 30, (నిజం న్యూస్)సంఘటిత అసంఘటిత రంగ కార్మికులకు కార్మికులకు ఏఐటీయూసీ రామగుండం నగర కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం,శనిగరపు చంద్రశేఖర్ ల పిలుపు. భారతదేశంలో కార్మిక వర్గ పోరాటాలకు ప్రతినిధ్యం వహిస్తూ ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ1920 అక్టోబర్ 31న, స్థాపించబడింది.స్వతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్,బాల గంగాధర్ తిలక్,జవహర్ లాల్ నెహ్రూ,నేతాజీ సుభాష్ చంద్రబోస్,వి వి గిరి తో పాటు,ఆనాటి కమ్యూనిస్టు కార్మిక సంఘాల నాయకులైన ఎస్ ఏ డాంగే,ఇంద్రజిత్ గుప్తా,పార్వతి కృష్ణన్, ఏబీ బర్ధన్,మగ్దూం మొయినుద్దీన్,రాజ్ బహదూర్ గౌర్,కే ఎల్ మహేంద్ర లాంటి పోరాట యోధులు ఏఐటీయూసీ కి నాయకత్వం వహించారు.దేశానికి సంపూర్ణ స్వాతంత్రం ఇవ్వాలని నినదించిన మొట్టమొదటి సారిగా తీర్మానించిన ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ. స్వతంత్రానికి ముందు తరువాత కార్మిక హక్కుల కొరకు పోరాడి ట్రేడ్ యూనియన్ చట్టం పారిశ్రామిక సంబంధాల ప్రమాదాల పరిహారాల చట్టం,కనీస వేతన చట్టం,బోనస్ గ్రాట్యుటీ



- ఈఎస్ఐ,పి ఎఫ్,బీడీ కార్మికుల చట్టం,భవన నిర్మాణ కార్మికుల చట్టం,గ్రామీణ ఉపాధి హామీ పథకం లాంటి 44 కార్మిక చట్టాలను ఏఐటీయూసీ పోరాడి సాధించింది. ఇన్సూరెన్స్,బొగ్గు,ఉక్కు గనులు,రైల్వే, విమానయాన,పోర్టులు పోస్ట్ ఆఫీసులు,బిఎస్ ఎన్ ఎల్,ఆయిల్ కంపెనీ లు ఓ ఎన్ జి ఎస్,బి ఏ ఈ,ఇస్రో లాంటి అనేక పరిశ్రమలను ఆదాని,అంబానీలకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తూ..ప్రైవేట్ పరం చేయబడుతుంది.ఇది యావత్ అన్ని వర్గాల కార్మిక వర్గం గ్రహించాలి. ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించింది. 105 వా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా..రామగుండం నియోజకవర్గం లోని, అన్ని వర్గాల సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులు ఆయా పని స్థలాల్లో బస్తీలలో వారం రోజులపాటు,ఆవిర్భావ దినోత్సవ సభలు సమావేశాలు నిర్వహిస్తూ..ఎర్ర తోరణాలతో ఎరుపు మయం చేసి,ఏఐటీయూసీ జెండాలు ఎగురవేయాలని, ముఖ్యమైన నాయకులకు సీనియర్స్ ని గుర్తించి శాలువా మెమొంటోలతో.. సన్మానం సత్కారం చేసి ఒక పండుగ వాతావరణంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరపాలని కార్మిక వర్గానికి ఏఐటీయూసీ రామగుండం నగర సమితి,అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం,శనిగరపు చంద్ర శేఖర్ లు పిలుపునిచ్చారు.

# మొంతా తుఫాన్‌తో రైతులకు కోలుకోలేని దెబ్బ





**- వర్షాలతో నేలమట్టమైన పంటలను సందర్శించిన ఏఐకేఎఫ్ ప్రతినిధి బృందం**
**- ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలంటూ డిమాండ్**
**- ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం**

నర్సంపేట, అక్టోబర్ 30 (నిజం న్యూస్):మొంతా తుఫాన్ కారణంగా రైతాంగం తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొందని, ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ (ఏఐకేఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం డిమాండ్ చేశారు.నర్సంపేట మండలంలోని మాదన్నపేట గ్రామంలో వర్షాలతో నేలమట్టమైన వరి పంటలను ఆయన స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ, "అకాల వర్షాల వల్ల రైతు కోలుకోలేని దెబ్బతిన్నాడు. మొన్నటిదాకా యూరియా లభించక ఇబ్బందులు పడ్డ రైతు, ఇప్పుడు పంటలు నాశనం కావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు," అన్నారు.ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులను గ్రామాల వారీగా పంపించి పంట నష్టం అంచనా వేయాలని, నివేదికలు తయారు చేసి రైతులకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తకొండ రాజమౌళి, అనుమాల రమేష్, ఆకుతోట రవి, మాజీ సర్పంచ్ ఆకుతోట కుమారస్వామి, మారపాక స్వామి, పెండ్యాల ఏకాంబరం, కేశెట్టి రవి, బొల్లెని సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాను పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి





**- సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు**

మహబూబాబాద్, అక్టోబర్, 30,టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)గురువారం రోజు మహబూబాబాద్ పట్టణంలో గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాపితంగా కురుస్తున్న మొ%శీ%థా తుపాను ప్రభావంతో అటు మున్నేరు వాగు రాళ్ల వాగు తో పాటు శివారు చెరువులు నిండి భారీ వరదలు పట్టణాన్ని ముంచేత్తాయి మున్నేరు వాగు సమీపంలోని రైతులు వేసిన వారి పంటలు భారీ వరద నీళ్లలో మునిగి రైతులకు తీవ్రమైన నష్టం కలిగించింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గుమ్ముడూరు ప్రాంత రైతులను పంటలను సందర్శించరు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి మాట్లాడుతూ గత రెండు రోజులనుండి రాష్ట్ర వ్యాపితంగా ఏడ తెరపిలేకుండా కురుస్తున్న భారీ వర్షానికి మహబూబాబాద్ లోని గుమ్ముడూరు శివారులోని మున్నేరు వాగు ఇదుల పూసపల్లి చెరువు. రభద్ర చెరువు గుండ్లకుంట చెరువు. బంధం చెరువు. జనాల చెరువు పాకాల చెరువు. లనుండి భారీ వరదలతో రైతులకు పంటలు కొట్టుకోపోయాయని అన్నారు...రైతులు కష్టపడి అప్పులు తీసుకొచ్చి వారి పంటలు వేస్తే మొ%శీ%థా తుపాను భారీ వరదలతో చేతికొచ్చిన వారి పొలాలు నీళ్ల పాలు అయ్యాయని దంతో రైతులకు కన్నీళ్లే మిగిలాయాన్ని ఆవేదన వ్యక్తం చేసారు ఏటిగడ్డ తండాలో గిరిజన రైతులు ముక్యంగా వారి పంటల మీదే ఆధార పడి జీవిస్తున్నారు అలాగే మున్నేరు వాగు రాళ్ల వాగు రెండు భారీ వరదలతో పోతేట్టడంతో నీళ్లు తండాను చుట్టి ముట్టడంతో తండావాసులు భయాందోళన లో ఉన్నారని అన్నారు...రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వలు అధికారులతో పంట నష్టాన్ని అంచనా వేసి ప్రతి ఎకరానికి 70వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేసారు అలాగే సిపిఎం పట్టణ బృందం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ తో ఫోన్ లో మాట్లాడి వివరించడం జరిగిందిఅలాగే వ్యవసాయ మండల అధికారి తిరుపతి రెడ్డి సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ సుమారు ఐదు వందల ఎకరాల వారి పంట నీట మునిగిందని అన్నారు రైతుల పంట నష్టాన్ని ప్రభుత్వం ద్వారా ఎకరానికి 70వేయిల రూపాయలు అందించాలని కోరారు పంట నష్టాన్ని ప్రభుత్వంనికి అందిస్తానని అందరికి నష్ట పరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి తిరుపతి రెడ్డి హామీ ఇచ్చారు....ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చిపిరి యాకయ్యకుమ్మరి కుంట్ల నాగన్న శాఖ కార్యదర్శి బానోత్ ప్రకాష్ నాయక్ రైతులు బానోత్ సుమన్ భూక్యా భీమా గుగులోత్ ద్రశు నాయక్ భూక్యా దయాకర్ వంకుడోత్ హచ్చమ్మ బానోత్ రమేష్ గుగులోత్ గన్య మోహన్ తదితరులు పాల్గున్నారు.

# వజీనేపల్లిలో మెడికల్ క్యాంప్ డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య సేవలు





**- స్కూల్ విద్యార్థుల్లో ఆరోగ్యంపై చైతన్యం సృష్టించిన వైద్య బృందం**

నర్సంపేట, అక్టోబర్ 30 (నిజం న్యూస్):బుధరావుపేట సబ్ సెంటర్ పరిధిలోని మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్, వజీనేపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, సాధారణ జలుబు, దగ్గు, చర్మ వ్యాధులు, ఎలర్జీ వంటి సమస్యలకు మందులు అందజేశారు.డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ, "తుఫాను ప్రభావంతో వర్షాలు ఎక్కువగా కురుస్తుండటం, చలికాలం మొదలవ్వడం వలన జలుబు, దగ్గు, జ్వరం, ఎలర్జీ వంటి వ్యాధులు సాధారణం. కాబట్టి విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. భోజనం ముందు, తర్వాత మరియు బాత్రూమ్ ఉపయోగించిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవాలి. రూమ్ వెచ్చగా ఉంచుకోవాలి, నిండైన దుస్తులు ధరించాలి" అని సూచించారు.అలాగే, అపరిశుభ్రత వల్ల దోమలు, ఈగలు పెరగడం వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆహారం, నీరు కలుషితం అయితే టైఫాయిడ్, జాండీస్, వాంతులు, విరేచనాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పరిశుభ్రమైన నీరు, వేడి ఆహారం తీసుకోవడం, పరిసరాలు శుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులు దరిచేరవని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు భాస్కర్, జ్యోతి, ఆశా జ్యోతి, స్కూల్ నర్సింగ్ ఆఫీసర్ శిరీష, సిక్ లీడర్లు పల్లవి, అక్షయ, రిషిత, అక్షిత, నందిత తదితరులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తికి 03 రోజుల జైలు శిక్ష

**- ట్రాఫిక్ సిఐ బి. రాజేశ్వరరావు**

రామగుండం అక్టోబర్ 30, (నిజం న్యూస్)రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో.. డ్రంక్ %డ% డ్రైవ్ లో దొరికిన నలుగురిని,సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని,వెంకటేష్ దుర్వ ముందు హాజరు పరుచగా..3 గురికి రూ.6,000 జరిమానా విధించారు. జి.రాయమల్లు అనే వ్యక్తికి రెండవసారి పట్టుబడగా..03 రోజుల జైలు శిక్ష విధించారు.వారిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది.



# సీఎం దిష్టిబొమ్మ దహనం... ఏబీవీపీ నాయకులు

జడ్చర్ల అక్టోబర్ 30 (నిజం చెపుతాం) విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్,ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వాగత ఆర్చి కి వేలాడదీసి దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ విద్యార్థి సంఘం విద్యార్థులు మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికి కూడా ఒక్క రూపాయి కూడా విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని దీంతో అనేక ప్రైవేట్ కళాశాలలు మూతపడి విద్యార్థుల జీవితాలు రోడ్డున పడుతున్నాయని ఆరోపించారు. విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.8500 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని చెల్లించాల్సిన మొత్తం బకాయిలను



చెల్లించకుండా 3,000 కోట్ల రూపాయలను విడతలవారీగా చెల్లిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క అనడం హాస్యాస్పదమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బకాయి ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8500 కోట్ల బిల్లులను వెంటనే చెల్లించివిద్యార్థుల భవిష్యత్తుకు నాంది పిలుపునిచ్చారు. లేనియెడల ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో అతి త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు కార్యచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

# చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే



జడ్చర్ల అక్టోబర్ 30, (నిజం చెపుతాం)చెరువుల్లోకి గత ఏడాది కంటే రెట్టింపు చేప పిల్లలుగత ఏడాది డిమాండ్ లో 50 శాతమే సరఫరా

ఈ ఏడాది డిమాండ్ లో 100 శాతం ఇస్తున్న ప్రభుత్వంచెరువుల్లో భారీగా పెరగనున్న మత్స్య సంపద దీంతో పాటుగా పెరగనున్న ముదిరాజుల ఆదాయంగత ఏడాది అనిరుధ్ రెడ్డి రాసిన లేఖపై సానుకూల చర్యలు తీసుకున్న సీఎంనా వినతిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలుఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి జడ్చర్ల నియోజకవర్గంలోని 389 పెరీనియల్, సీజనల్ చెరువులలో గత ఏడాది కంటే రెట్టింపు సంఖ్యలో చేప పిల్లలను వదలనున్నట్లు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. గత ఏడాది నియోజకవర్గంలోని చెరువుల్లో 23.86 లక్షల చేప పిల్లలను వదలగా, ఈ ఏడాది 49.53 లక్షల చేప పిల్లలను చెరువుల్లోకి వదలనున్నట్లు తెలిపారు. గత ఏడాది డిమాండ్ లో 50 శాతం మాత్రమే చేప పిల్లలను ప్రభుత్వం సరఫరా చేయగా, ఈ విషయాన్ని తాను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఈ ఏడాది 100శాతం చేప పిల్లలను ప్రభుత్వం సరఫరా చేస్తోందని చెప్పారు. తన వినతిపై స్పందించిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం 389 చెరువులు ఉండగా వీటిలో నస్రుల్లాబాద్, మిడ్జిల్ చెరువులు ఎప్పుడూ నీళ్లు ఉండే పెరీనియల్ చెరువులని, మిగిలినవి వర్షా కాలంలో కురిసే నీటితో నిండే సీజనల్ చెరువులని గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత ఏడాదిలో కూడా వర్షాలు పుష్కలంగానే కురిసినా అప్పట్లో చెరువులకు సరఫరా చేయాల్సిన చేప పిల్లల్లో 50 శాతం మాత్రమే సరఫరా చేసారని, ఇది అంతకు ముందు ఏడాది చేసిన సరఫరా కంటే తక్కువని చెప్పారు.గత ఏడాది కంటే రెట్టింపు సంఖ్యలో చేప పిల్లలను చెరువుల్లో వదలడం ద్వారా ఈ ఏడాది ముదిరాజులకు వచ్చే ఆదాయం కూడా రెట్టింపు అవుతుందని అభిప్రాయపడ్డారు. చేప పిల్లల సమస్యను పరిష్కరించి ముదిరాజులు ఆర్థికంగా బలోపేతం కావడానికి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి కృతజతలు తెలిపారు.

# విపత్కర పరిస్థితుల్లో ధైర్యంగా ఉండాలి





**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**- రామగుండం వైద్య కళాశాలలో.. నిర్వహించిన వైట్ కోట్ సేర్మనీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




రామగుండం అక్టోబర్ 30,(నిజం న్యూస్)వైద్యవృత్తిని ఎంచుకున్న విద్యార్థులు ఎటువంటి విపత్కర పరిస్థితిలోనైనా ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం రామగుండంలో ని సింగరేణి వైద్య కళాశాలలో నిర్వహించిన,వైట్ కోట్ సేర్మనీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జ్యోతి ప్రజ్వలతో ప్రారంభించారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,వైద్య కోర్సును ఎంపిక చేసుకుని మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలో రామగుండం సింగరేణి వైద్య కళాశాల వద్ద మెరుగైన వసతులు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సింగరేణి వైద్య కళాశాలలో కమిట్మెంట్ తో పని చేసే ఫ్యాకల్టీ అందుబాటులో ఉందని ఇక్కడ విద్యార్థులకు మంచి టీచింగ్ అందుతుందని అన్నారు.వైద్యులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా నిర్దేశించుకున్న లక్ష్యాలను వైట్ కోట్ సేర్మనీ గుర్తు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. గత 2.5 సంవత్సరాలుగా మీరు చేసిన కృషి ఫలితంగా ఈ రోజు వైట్ కోట్ సర్మనీ లో పాల్గొంటున్నారని, ఇక్కడ విద్యార్థులు వివిధ ప్రాంతాలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల నుంచి వచ్చిన వారు ఉన్నారని,ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృషి ఉందని అన్నారుసింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గత 4 సంవత్సరాలుగా ఉన్నతమైన సేవలు అందిస్తుందని, విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తూ.. రాష్ట్రంలోనే అత్యుత్తమ వైద్య కళాశాల గాతీర్చిదిద్దే దిశగా,కృషి చేస్తున్నారని అన్నారు.హౌ రాబోయే 4,5 సంవత్సరాలు మీ జీవితంలో చాలా కీలకం కాబోతుందని, అనేక సార్లు నిరుత్సాహ పడే పరిస్థితులు రావచ్చని, ఒత్తిడి పెరగవచ్చని, ఎటువంటి పరిస్థితుల్లోనూ నమ్మకం ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని,గత రెండున్నర సంవత్సరాలుగా చూపించిన ధైర్యం భవిష్యత్తులోనూ కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో.. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.నరేందర్,డా. లావణ్య,డా.ప్రదీప్ చంద్ర,డా.భాను లక్ష్మీ,డా.ఫరీద్,డా. అనూష,డా.రాజు,డా. శిరీష,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా మేముంటాం..

**- మనాలి ఠాకూర్**



రామగుండం అక్టోబర్ 30, (నిజం న్యూస్)రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులుఎం. ఎస్.రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు,ఆయన సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ అంతర్గాం మండలంలోని, మద్దిరాల గ్రామంలో పర్యటించారు బుధవారం కురిసిన అకాల వర్షాల కారణంగా.. తడిసిపోయిన వడ్ల పంటలను పరిశీలించి, నష్టపోయిన రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా,రైతులతో మాట్లాడిన ఆమె, రైతులకు ఎల్లప్పుడూ అండగా ఎమ్మెల్యే ఉంటారని హామీ ఇచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తామని మనాలి రాజ్ ఠాకూర్ తెలిపారు.

# పబ్లిక్ హెల్త్ ఇ.ఇ కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్



గురువారం శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత మరియు కౌన్సిలర్లు కుమ్మరి రాజు చైతన్య చౌహన్ రమేష్ రహీం కాంగ్రెస్ నాయకులు కోనేటి నరసింహులు శ్యామ్ పబ్లిక్ హెల్త్ ఈ ఈ విజయభాస్కర్ రెడ్డిని ముడా ఆఫీసులో కలిసి వారితో శంకుస్థాపన జరిగిన డ్రైన్ లను తొందర్లో ప్రారంభిస్తారు అని వారు చైర్మన్ కి తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షపాతం నమోదును బట్టి ప్రాంతంలోని పనులను చేపడతామని వారు క్లుప్తంగా వివరించడం జరిగింది. చైర్ పర్సన్ కోనేటి పుష్పలత పట్టణ అభివృద్ధి భాగంగా 12.50 కోట్ల నిధుల గురించి వివిధ వార్డులకు సంబంధించిన ఎస్టిమేట్లను వారికి తొందరలోనే సమర్పించి ఆ యొక్క వర్కులను ఆలస్యం చేయకుండా టెండర్లను పిలవాల్సిందిగా ప్రత్యేకంగా వారిని విజ్ఞప్తి చేయడం జరిగింది.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ అమలు**

**- రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



రామగుండం అక్టోబర్ 30, (నిజం న్యూస్)జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ,డి.సి.పి కరుణాకర్,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి.వనజ లతో కలిసి, రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై సమీక్ష నిర్వహించారుఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం సుల్తానాబాద్, పెద్దపల్లి,బసంత్ నగర్,ఎన్.టి.పిసి, గోదావరిఖని 1 టౌన్ లో..అధికంగా ప్రమాదాలు జరిగే 28 హాట్ స్పాట్ లను గుర్తించి 27 లక్షలతో ఎల్.ఈ.డి.హై మాస్ లైట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.బసంత్ నగర్ లో మరో 2 చోట్ల 5 లక్షల రూపాయలతో..హై మాస్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి, సుల్తానాబాద్,మంథని పట్టణంలో 15 లక్షల ఖర్చుతో నూతన ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశామని అన్నారు.రోడ్డు పై వాహనాల వేగాన్ని తగ్గించేందుకు అవసరమైన మేర స్ప్రింక్లర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. రోడ్డు పై పశువులు విడిచిపెట్టే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ 10 వేల రూపాంయల జరిమానా విధించాలని,పశు వులను గోశాలలకు తరలించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.హెచ్.కే.ఆర్ సిబ్బంది మున్సిపల్ అధికారులు,ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ,పెద్దపల్లి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన మేర రొడ్డు విస్తరణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్,మద్యం తాగి వాహనం నడపడం,సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం,అతివేగం వంటివి ప్రమాదకరమని,చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో..పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య,ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్,పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,ఏసీపీలు రమేష్,కృష్ణ,కలెక్టరేట్ పర్యవేక్షకులు బండి ప్రకాష్,ట్రాఫిక్ ఏసిపి,సిఐ,ఎస్ఐ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.లు

# అమరుల స్ఫూర్తితో రక్తదాన శిబిరం... డి.ఎస్.పి







జడ్చర్ల అక్టోబర్ 30, (నిజం చెపుతాం) శాంతి భద్రతల పర్యవేక్షణలో అమరులైన సొసైటీ పోలీసుల త్యాగాన్ని స్మరించుకుంటూ, జడ్చర్ల పోలీస్ స్టేషన్లో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మహబూబ్నగర్ జిల్లా డీఎస్పీ వెంకటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడుతూ, "పోలీసు శాఖలోని సిబ్బంది రక్తదానం ద్వారా సమాజ సేవలో ముందుంటుం చటం గర్వకారణం" అని అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో జడ్చర్ల టౌన్ సీఐ కమలాకర్, ఎస్సైలు అధ్యక్షుడు, మహబూబ్నగర్ క్లబ్ ఎం సి మెంబర్ విశేషంగా నిలిచింది. సేకరించిన రక్తం అత్యవసర జయప్రసాద్, ఖాదర్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, ధ్రువ మహేష్ రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడడంలో సహాయ రెడ్ క్రాస్ నిర్వాహకుడు నటరాజ్, లయన్స్ క్లబ్ కానిస్టేబుళ్లు, ఎస్సైలు రక్తదానం చేయడం పడుతుందని డీఎస్పీ పేర్కొన్నారు.

# అక్రమ కేసులు ఎత్తివేసే వరకు
# వామపక్షాల పోరాటం ఆగదు

**- బి విజయ సారథి సాదుల శ్రీనివాస్ మండల వెంకన్న గౌని ఐలయ్య డిమాండ్**




మహబూబాబాద్, అక్టోబర్, 30, టౌన్ రిపోర్టర్( నిజ%శీ% న్యూస్) నాడు నల్ల చట్టాలు రద్దు చేయాలని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేసిన పోరాటంలో భాగంగా నేడు వామపక్ష పార్టీల నేతలు కోర్టుకు హాజరవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నేతలు బి విజయ సారథి సాదుల శ్రీనివాస్ మండల వెంకన్న గౌని ఐలయ్య ను మాట్లాడుతూ మోడీ కేసీఆర్ నియంతలాగా వామపక్ష పార్టీలపై నాడు కేసులు పెట్టారన్నారు ఎన్ని కేసులు పెట్టినా నల్ల చట్టాలు అదేవిధంగా ఆర్టీసీ పోరాటంలో వామపక్షాలదే విజయమన్నారు తలుచుకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయని డిమాండ్ చేశారు నాడు ప్రజలంతా ఏకమై కార్మికులతో కలిసి మొన్న జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ కు బుద్ధి చెప్పారన్నారు దేశ స్థాయిలో మోడీకి రానున్న రోజుల్లో అదే గతి పడుతుందన్నారు మొన్న జరిగిన ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో అధికారంలోకి వచ్చి విరవిగిన రానున్న కాలంలో మోడీ పతనం తప్పదు అన్నారు నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపి వామపక్ష పార్టీల నేతల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు కోర్టుకు హాజరైన వారిలో వామపక్ష పార్టీల నేతలు బి అజయ్ సారధి రెడ్డి తమ్మెర విశ్వేశ్వరరావు నల్లు సుధాకర్ రెడ్డి ఆకుల రాజు గుణగంటి రాజన్న పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న వరిపల్లి వెంకన్న మేక వీరన్న చొప్పరి శేఖర్ కుంట ఉపేందర్ హాలావత్ లింగ్య జగ్గన్నసమ్మెట రాజమౌళి సామ పాపయ్య తండ మాధవి కనకం పద్మ అల్వాల వీరయ్య ఆలకుంట్ల సాయిలు సమ్మెట రాజమౌళి నాగయ్య మధు ఉపేందర్ తదితరులు హాజరైనారు.ం

# ప్రాణ త్యాగాలు చేసిన పోలీసులను స్మరిస్తూ మెగా రక్త దాన శిబిరం



తుర్కపల్లి, అక్టోబర్ 30(నిజం చెపుతాం) : యాదగిరిగుట్టలోని లక్కీ ఫంక్షన్ హాల్లో గురువారం ప్రాణ త్యాగాలు చేసిన పోలీసులను స్మరిస్తూ ఏర్పాటు మెగా రక్త దాన శిబిరం లో తుర్కపల్లి మండలం బిల్యానాయక్ తండాకు చెందిన జూనియర్ లైన్మెన్ గుగులోతు నర్సింహా నాయక్ పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి వ్యక్తి రక్త దానం చేయటం అలవాటు చేసుకోవాలని సూచించారు.

# ఏసీబీ వలలో యాదగిరిగుట్ట దేవస్థానం విద్యుత్ శాఖ ఈఈ రామారావు



యాదగిరిగుట్ట,అక్టోబర్30(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట దేవస్థానం విద్యుత్ శాఖ ఈఈ ఊడెపు రామారావు ఏసీబీ వలలో చిక్కారు.బుధవారం సాయంత్రం ఆయన ఉప్పల్ లో ఓ మెడికల్ షాపు వద్ద రూ.1లక్ష 90 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా దొరికారు, యాదగిరిగుట్ట ప్రసాద్ విభాగంలో యంత్రాలను సరఫరా చేసిన కాంట్రాక్టర్ నుండి ఈ రామారావు రెండు లక్షల రూపాయలు డిమాండ్ చేశారు. ఈ మేరకు రూ. 1లక్ష 90 వేలు ఇవ్వడానికి కాంట్రాక్టర్ ఒప్పుకున్నారు. అయితే కాంట్రాక్టర్ అప్పటికే ఏసీబీ అధికారులకు ఈ మేరకు ఫిర్యాదు చేశారు. దీంతో ఏసీబీ అధికారులు ఉప్పల్ వద్ద మాటు వేసి కాంట్రాక్టర్ రామారావుకు డబ్బులు ఇస్తున్న సమయంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం ఆయనను యాదగిరిగుట్ట దేవస్థానం తీసుకువచ్చి ఆయన కార్యాలయంలో ఫైలను తనిఖీ చేశారు.మర్నాడు గురువారం కూడా ఆఫీసులో తనిఖీలు నిర్వహించారు కూడా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఏసీబీ డిఎస్పి జగదీష్ చంద్ర మాట్లాడుతూ రామారావు పట్టుకున్నామని ఆయనను జ్యుడీషియల్ రిమాండ్ కు తరలిస్తున్నామని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం ఇవ్వాలని డిమాండ్ చేస్తే తనకు ఫిర్యాదు చేయాలని కోరారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి 500 కోట్ల రూపాయలతో ప్రణాళికల రూపకల్పన





**- నేను పార్టీ మారుతున్నానని వస్తున్న వార్తలలో నిజం లేదు**
**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

చౌటుప్పల్,అక్టోబర్30(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లాచౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఊర చెరువు, లక్కారం చెరువులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం సందర్శించి గంగమ్మకు పూజలు నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని చెరువు నిండినప్పుడు,దిగువన ఉన్న కాలనీలు జలమయం కాకుండా తీసుకోవలసిన చర్యల పై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగాకోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ..చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి 500 కోట్ల రూపాయలతో ప్రణాళిక రూపొదిద్దబోతుందని తెలిపారు. చౌటుప్పల్ చెరువుతో ఏలాంటి నష్టం జరగకుండా ముందస్తుగా ప్రణాళికలు వేసి,దండు మల్కాపురం,లక్కారం వద్ద వరద నీరును వేరే కాలువల ద్వారా మళ్లించడంతో మున్సిపాలిటీ ప్రజలకు వరద ముప్పు తప్పిందన్నారు.నేనుపార్టీ మారుతున్నానని సొంత పార్టీ వాళ్లు,బయట పార్టీ వాళ్లు నాపై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని,ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే దుష్ప్రచారాలను ఎవరు నమ్మొద్దని కోరారు.నేను ఏదైనా నిర్ణయం తీసుకున్నట్లయితే స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి మరి ప్రకటిస్తాని తెలిపారు నేను కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్త గా మరియు పార్టీ ఎమ్మెల్యేనని అన్నారు.పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే పని చేస్తానని,అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉ ఒటానని తెలిపారు.నా ముందు మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి తప్ప,మరో ఆలోచన లేదన్నారు.అనంతరం మున్సిపల్ పరిధిలోనే తంగడపల్లి చెరువు చేరుకొని,నిండుకుండలా మారిన తంగడపల్లి చెరువులో పూలతో గంగమ్మకు హారతి ఇచ్చారు.చుట్టు పరిసరాలను పరిశీలించి భవిష్యత్తులో ఎకో టూరిజం ఏర్పాటు చేసే దిశగా అవకాశాలను అధికారులను కోరారు పరిశీలించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, తాహసిల్దార్ వీరబాయి,మున్సిపల్ కమిషనర్ వెంకట్రాం రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మోగదాల రమేష్ గౌడ్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఎండి బాబా షరీఫ్,నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,కామిశెట్టి భాస్కర్ గుప్తా,సందగల్ల సతీష్ గౌడ్, పెద్దగోని రమేష్ గౌడ్,ఉడుగు శ్రీనివాస్ గౌడ్,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని రైతుల నుండి వెంటనే కొనుగోలు చేయాలి- సిపిఎం నేతల డిమాండ్





ఆలేరు అక్టోబర్ 30 (నిజం చెపుతాం) గత రెండు రోజులుగా కురుస్తున్న తుఫాన్ వర్షాల ప్రభావంతో ఆలేరు మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుకుంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ నేపథ్యంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్,సిపిఎం నాయకుడు మోరిగాడి రమేష్ గురువారం రోజున ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు.నేతలు అక్కడ తడిసిన ధాన్యం పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి,రైతులతో మాట్లాడారు.అనంతరం మార్కెట్ సెక్రటరీ పద్మజ తో చర్చించి,తడిసిన ధాన్యాన్ని మాయిశ్చర్ మీటర్ ప్రమాణాలు లేకుండా,ఎటువంటి షరతులు విధించకుండా రైతుల నుండి వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు.రైతులు తమ రెక్కల మీద చెమటోడ్చి పండించిన వరి వర్షాల వలన తడిసి పోయి,మాయిశ్చర్ కారణంగా కొనుగోలు కేంద్రాలు వెనుకడుగు వేస్తున్నాయి అని బాధపడ్డారని చెప్పారు.ధాన్యాన్ని ఆరబెడుతున్నప్పటికీ వర్షం మళ్లీ కురవడంతో ధాన్యం మళ్లీ తడవడం రైతుల్లో మానసిక క్షోభను కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని,వ్యవసాయ శాఖ అధికారులను,జిల్లా కలెక్టర్‌ను తక్షణం స్పందించాలంటూ కోరారు.మిల్లర్లతో చర్చించి,తడిసిన ధాన్యాన్ని ఎటువంటి సాంకేతిక ఆటంకాలు లేకుండా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ మేము వరి కోయకముందే వర్షాలు కురవడంతో పంట పొలాల్లోనే తడిసి నాశనం అయింది.మార్కెట్ యార్డులో పోసిన ధాన్యం వర్షంలో తడవడంతో మా కష్టానికి నష్టమే మిగిలింది.అధికారులు తక్షణం స్పందించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి అని కన్నీళ్లు పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో వడ్డేమాన్ బాలరాజు,ఘనగాని మల్లేశం,మోరిగాడి అశోక్,పాపిరెడ్డి,అంగిరేకుల శీను,లక్కాకుల శ్రీను,లక్ష్మి,మోరిగాడి మహాలక్ష్మి,మన్నే ఆంజనేయులు,మన్నే స్వరూప,కుండే అండాలు తదితర సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ చెరువును సందర్శించిన మున్సిపల్ కమిషనర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు



చౌటుప్పల్,అక్టోబర్30 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఊర చెరువు ను మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి తో కలిసి సందర్శించారు.ముఖ్యంగా చౌటుప్పల్ అలుగు ప్రాంతాన్ని పరిశీలించి ముంపు ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.వీరితో పాటు సందర్శించిన వారిలో చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,పాక చిరంజీవి తదితరులు ఉన్నారు.

# పల్లెర్ల గ్రామ కుమ్మర సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



ఆత్మకూర్(ఎం) అక్టోబర్ 30(నిజం చెపుతాం) రాష్ట్ర కుమ్మరి సంఘం ఆదేశాల మేరకు ఆత్మకూర్ మండల కన్వీనర్ కొత్తపల్లి గోవర్ధన్ కో కన్వీనర్ నరుకుడు బిందెల అంజయ్య ఆధ్వర్యంలో పల్లెర్ల గ్రామ కుమ్మర సంఘం నూతన కార్యవర్గాన్ని అందరి కుల పెద్దల సమక్షం లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులు,గర్షకోట లక్ష్మి నర్సయ్య అధ్యక్షులు,మద్దికుంట దుర్గయ్య,ప్రధాన కార్యదర్శి గర్షకోట నవీన్ కుమార్,ఉ పాధ్యక్షులుతాడూరి సత్యనారాయణ,కార్యదర్శి గర్షకోట మచ్చగిరి దుర్గయ్య సహాయ కార్యదర్శి మద్దికుంట రమేష్,కోశాధికారిగర్షకోట శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా తాడూరి సాయిలు గర్షకోట యాదగిరి,గర్షకోట కిష్టయ్య,గర్షకోట పెద్ద నర్సయ్యమద్దికుంట గోపాల్,గర్షకోట యాదయ్య గర్షకోట సమ్మయ్య,గర్షకోట నర్సింహా లక్ష్మయ్య,గర్షకోట వెంకన్న అంజయ్య ఈ ఎన్నిక కార్యక్రమం లో గర్షకోట మచ్చగిరి, తాడూరి పిచ్చమ్మ,మద్దికుంట సత్తమ్మ, మద్దికుంట చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి





**- స్కాలర్షిప్ సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 30(నిజం చెపుతాం)పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని,తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని,కాంగ్రెస్ తాము హామీ ఇచ్చిన ప్రకారం కనీసం 1200 కోట్లైనా విడుదల చేయాలని,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి23 నెలలు గడుస్తున్నా తాము ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు అన్నారు.గురువారం రోజున భువనగిరి భువనగిరిలోని ఉన్నత విద్యాసంస్థలు డిగ్రీ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ ఇంటర్ విద్యాసంస్థలను ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బంద్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ళ నుండి సుమారు 8 వేల కోట్లు పైగా బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత పారదర్శకంగా అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ బకాయిలు దశలు వారీగా విడుదల చేస్తామని ఇప్పటి వరకు కనీసం వారు ఇచ్చిన టోకెన్లు కూడా నిధులు ఇవ్వలేదని తెలిపారు.విద్యాసంస్థలల యాజామన్యాలు బంద్ ప్రకటించి సంవత్సరం కాలంగా పోరాడితే1200 కోట్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం వారు ఇచ్చిన మాట కూడా నిలబెట్టుకోకుండా హామీ తప్పిందని అన్నారు.కనీసం యాజామన్యాలు ఫీజులు రాలేదని పేరుతో రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ ఫీజులు విద్యార్థుల నుండి బలవంతంగా వసూళ్లు చేస్తున్నారని పేద ఎస్.సి,ఎస్టీ,వెనుకబడిన,మైనార్టీ వర్గాలు విద్యార్థుల లక్షలాది రూపాయలు చెల్లించాలని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని,ప్రభుత్వం విద్యార్థులకు భరోసా ఇచ్చేలా ఫీజుల చెల్లింపుకోసం గ్యారెంటీ ఇచ్చి జీ.వో. ఇచ్చి విద్యార్థులు భవిష్యత్ నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఉండి,కనీసం ఇన్ని సంవత్సరాలు నుండి పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం చర్చలు జరిపి ఈ సమస్యకు పరిష్కారం చేయాలని అన్నారు.నవంబర్ మొదటి వారంలో బకాయిలు విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరణ చేసి ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ జగన్ నాయక్,హిందు రాణి,జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల కార్తీక్,నాయకులు సాయినంద్ భవాని శంకర్,శ్రీకాంత్,రెడ్డి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలను గుర్తించడమే కె.ఆర్.జి ఆర్ ఆర్మీ ఫౌండేషన్ లక్ష్యం



**- కూలిపోయిన ఇంటిని చూసి చలించి 10,000 ఆర్థిక సహాయం**
**- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమాని లింగోజు కిరణ్ కుమార్**

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్30,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని నేతికర్ శ్రీనివాస్ ఇల్లు గత రెండు రోజులు కురుస్తున్న వర్షాలకు కూలిపోవడంతో కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమాని లింగోజు కిరణ్ కుమార్,విషయాన్ని తెలుసుకొని వారి నివాసానికి విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడుగుజాడలో నడవడమే ఆయన ధైర్యమని,ఏలాంటి ఇబ్బందులు ఉన్నా మా సహాయ సహకారాలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# డిండి ప్రాజెక్ట్ కి వరద ఉధృతం బ్రిడ్జికి పొంచి ఉన్న ప్రమాదం!

**- భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసులకు అదనపు ఎస్ పి మౌనిక ఆదేశాలు**
**- హైదరాబాద్-శ్రీశైలం రహదారిపై రాకపోకలు నిలిపివేత**
**- డిండి ప్రాజెక్ట్, బ్రిడ్జ్ ను సందర్శించిన అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీ కృష్ణ**
**- అచంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాస్ తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**



డిండి అక్టోబర్ 30 నిజంచెపుతాం:మొంథా తుఫాన్ భావంతో కురిసిన భారీ వర్షాలకారణంగా నల్లకగొండ జిల్లా డిండి, నాగర్ కర్నూల్ జిల్లా ఉ ప్పునుంతల మండల పరిధిలోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా అతిపూర్ గ్రామ పరిసర ప్రాంతంలో డిండి ప్రాజెక్టుకు కుడివైపున ప్రవహించే డిండి అలుగు అత్యంత భయంకరంగా ఉధృతమై ప్రవహిస్తోంది. ఈ వరద నీరు శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారిపై నిర్మించిన బ్రిడ్జిని తాకుతూ ప్రవహించడంతో స్థానిక ప్రజల్లో భయం నెలకొంది. బ్రిడ్జి కింద రాతి గర్భంలో అలుగు నీరు బలంగా ఢీకొడుతూ ఉండటంతో బ్రిడ్జి పునాదులు దెబ్బతింటాయేమోనన్న ఆందోళనఉధృతంగా వ్యక్తమవుతోంది. వరద ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో స్థానికులు వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. సమాచారం అందుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. పరిస్థితి నియంత్రణలోకి వచ్చేవరకు వాహన రాకపోకలను నిలిపివేయడం తప్పనిసరి అని తెలిపారు. దేవరకొండ అడిషనల్ సూపరేంటెండెంట్ ఈఫ్ పోలీస్ మౌనిక డిండి సర్కల్ ఇన్స్పెక్టరు అఫ్ పోలీస్ డిండి స్టేషన్ హౌజ్ అధికారి సి హెచ్ బాలకృష్ణ మరియు అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాస్ కూడా సంఘటన స్థలంలో పర్యవేక్షణ చేపట్టి, రహదారిపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే రెవెన్యూ సిబ్బంది, ఆర్అండ్బి అధికారులు పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నారు. స్థానికులు మాట్లాడుతూఇంతటి ఉధృత ప్రవాహం ఎప్పుడూ చూడలేదు. బ్రిడ్జి అడుగున రాళ్లకు నీరుగట్టిగా ఢీకొడుతోంది. ప్రభుత్వం వెంటనే శాశ్వత చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నారు. ప్రస్తుతం డిండి అలుగు పరిసర ప్రాంతాల్లో హెచ్చరికలు జారీచేయగా, ప్రజలను అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు

# పార్క్ కూలీల ప్రాణాలకు భరోసాగా ఈఎస్ఐ వర్తింప చేయండి

కాకినాడ,అక్టోబర్,30 (నిజం ప్రతినిధి):ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం పార్క్ కమిటీ సమావేశం బుధవారం సాయంత్రం గాంధీ నగర్ పార్క్ లో ఏ.నారాయణమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోక ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుళాయి చెరువు పార్కు, గాంధీ నగర్ పార్కులలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు, మొక్కలను ట్రిమ్మింగ్ చేస్తున్న కార్మికుల ప్రాణాలకు రక్షణ కరువైందని, విషపూరితమైన పాములు, పురుగులు, కొర్రె సీమల వల్ల ప్రమాదాలకు గురి అవుతున్నారని, గొర్రె చీమలు కొట్టడంతో చేతులు దద్దుర్లతో వాపులు వస్తున్నాయని చికిత్స నిమిత్తం ప్రైవేటు హాస్పిటల్ పాలవుతున్నారని, పనిచేస్తున్న పని ప్రదేశాల్లో ప్రమాదాలు జరుగుతున్న కనీసం వారి ప్రాణాలకు భరోసాగా ఈఎస్ఐ సౌకర్యం వర్తింప చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పార్కుల కాంట్రాక్టర్ శ్రీ లక్ష్మీ గణపతి ఏజెన్సీ కనీసం కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించడం వర్తింప చేయాలని,%జుజూఖీ,జుూ×% సౌకర్యం కల్పించడంపై అలసత్వాన్ని విడనాడాలని ఆయన అన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ నుండి కార్మికులకి 16,800 మంజూరు చేస్తున్న కేవలం వారికి 9000 వేల రూపాయలు మాత్రమే జీతాలు ఇస్తున్నారని, చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న సూపర్వైజర్ కార్మికులపై పనిభారం మోపి వేధింపులకు గురి చేస్తుందని ఆయన అన్నారు. శానిటేషన్ కార్మికులకు ప్రమాదాలు జరిగితే శ్రీ లక్ష్మీ గణపతి ఏజెన్సీ కాంట్రాక్టే బాధ్యత వహించవలసి వస్తుందని ప్రసాద్ హెచ్చరించారు. కార్మికుల జీతాలు పెంచాలని ఈపీఎఫ్, ఎస్ ఎస్ సౌకర్యం కల్పించాలని లేకుంటే భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ చేపడుతామని ప్రసాదన్నారు. సమావేశం అనంతరం యూనియన్ కన్వీనర్ గా వి. నాగలక్ష్మి, కో కన్వీనర్ గా ఏ. నారాయణమ్మ, కమిటీ సభ్యులుగా కే .చిట్టమ్మ,కె. విజయలక్ష్మి, కే నాగమణి, ఏ చిన్నారి, ఎన్ రత్నం, ఆర్ నాగలక్ష్మి లను కమిటీగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన అన్నారు.



# అన్నదాతకు.. అండగా నేనున్నానంటూ ఎమ్మెల్యే నల్లమిల్లి నియోజకవర్గంలో పర్యటనలు

తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి )చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్ 30..నిజం చెపుతాం న్యూస్.. మొంథా తుఫాన్ తాకిడికి అనపర్తి నియోజకవర్గంలో ఖరీఫ్ వరిచేలు అధికశాతం నేలకు ఒరిగిపోయిన విపత్తు సమయంలో అన్నదాతకు అండగా నిలుస్తూ అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నియోజకవర్గంలో వరుస పర్యటనల ద్వారా రైతుల్లో ధైర్యాన్ని నింపుతున్నారు. ఎక్కడికక్కడ క్షేత్రస్థాయిలో నష్టాన్ని పరిశీలిస్తూ, నష్టాన్ని అంచనా వేయమని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. నష్ట తీవ్రతను సీఎం దృష్టికి తీసుకెళ్లడానికి సన్నద్ధమవుతున్నారు. నియోజవర్గ పరిధిలో అనపర్తి, బిక్కవోలు, రంగంపేట, పెదపూడి మండలాల్లో తుఫాన్ ప్రభావాన్ని సైతం లెక్కచేయకుండా అన్నదాతలకు ఆలంబనగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నిలిచారని అనపర్తి నియోజకవర్గ ప్రజానీకం అభిప్రాయపడుతున్నారు. సమస్యపై స్పష్టమైన అవగాహన, స్పందించే తీరు, వ్యవస్థలను సమన్వయం చేయటంలో తనదైన శైలితో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా నిలుస్తున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రస్తుత మొంథా తుఫాన్ నేపథ్యంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేపట్టిన వరుస పర్యటనలు



ప్రజానీకానికి, ప్రత్యేకించి రైతాంగానికి కొండంత అండగా నిలిచాయని చెప్పడంలో అతిశయోక్తి లేదని అభిప్రాయపడుతున్నారు .ఇచ్చిన హామీ ప్రకారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తమకు పూర్తి న్యాయం చేస్తారని నియోజవర్గ రైతాంగం విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అనపర్తి నియోజకవర్గ పరిధిలో వరి పంటకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదించడంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చురుకైన పాత్ర పోషించారు. అలాగే క్షేత్ర స్థాయి పర్యటన ద్వారా మొంథా తుఫాన్ ని సమర్థవంతంగా ఎదుర్కోవటంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి క్రియాశీలక భూమిక పోషించారు.

# కృష్ణా జిల్లాలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గురువారం కృష్ణా జిల్లాలో విస్తృతంగా పర్యటించారు.మొద తుఫాన్ కారణంగా నష్టం జరిగిన ప్రాంతాలలో పవన్ కళ్యాణ్ పర్యటించారు.అవనిగడ్డ,మోపిదేవి,నాగాయలంక తదితర ప్రాంతాల్లో పంట నష్టాన్ని పరిశీలించారు.స్వయంగా దెబ్బ తిన్న పొలాల్లోకి వెళ్లి పరిశీలించారు.స్థానిక రైతులను పరామర్శించారు.పంటల పరిస్థితి,ప్రస్తుతం ఉన్న పంటల తీరు గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు పొలాలు దెబ్బ తిన్న తీరు గురించి వివరించారు.చేతికొచ్చే సమయంలో పంట నష్టం జరిగిందని విలపించారు.ఎకరాలకు ఎకరాలు వర్షపు నీటితో మునిగిపోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.పంటనష్టం తీవ్రంగా ఉందని రైతులు తెలిపారు.ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వేడుకున్నారు.దెబ్బ తిన్న పొలాలను పరిశీలించిన అనంతరం పవన్ కళ్యాణ్ రైతులకు పూర్తి భరోసా ఇచ్చారు.అధికారులనుండి పంట ఏ స్థాయిలో నష్టం జరిగిందో పూర్తి వివరాలు తీసుకొని,కేంద్రానికి ఒక నివేదిక పంపిస్తామని చెప్పారు.మొదా తుఫాన్ కారణంగా అన్నివర్గాల ప్రజలు తీవ్రంగా నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.నష్ట పోయిన ప్రతి రైతును ప్రభుత్వం కచ్చితంగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.రైతులు ఎటువంటి భయాందోళనకు గురవ్వద్దని సూచించారు.అనంతరం పంట నష్టంపై ఏర్పాటు చేసిన ఛాయా చిత్రాలను పరిశీలించారు.అధికారులనుండి సమగ్రమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.అలాగే స్థానిక ప్రజలతో కొద్దిసేపు ముచ్చటించారు.తుఫాన్ ప్రభావం కారణంగా జరిగిన ఇబ్బందులు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మోపిదేవి మండలంలో పర్యటిస్తున్న సమయంలో పేరుపొందిన పుణ్యక్షేత్రం మోపిదేవి దేవస్థానానికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు.దేవస్థానం ఆలయ మర్యాదలతో ప్రత్యేక అధికారులు,అర్చకులు పవన కళ్యాణ్ కు స్వాగతం పలికారు .ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,జిల్లా ఇంచార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్,బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి,అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్,ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు,జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ,తుఫాన్ ప్రత్యేక అధికారి ఆమ్రపాలి,జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు,పలువురు కూటమి నాయకులు,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ నుండి శబరిమలై సైకిల్ యాత్ర చేస్తున్న స్వాములు కి బలభద్రపురం అయ్యప్ప భక్తసమాజం వారు ఆతిథ్యం

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధిఅక్టోబర్:30 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం మీదుగా కాకినాడ నుండి శబరిమలై సైకిల్ యాత్ర చేస్తూ 5గురు స్వాములు బుధవారం సాయంత్రానికి బలభద్రపురం శ్రీ ఆంధ్రాషిర్డీ సాయినాధుని ఆలయంవద్దకు చేరుకున్నారు.సాయంత్రం అయ్యప్పస్వామి పూజకు రాత్రి బస చేయడానికి ఎక్కడ కుదురుతుందా అని వెతుకుతూ ఉండగా ఇంతలో అక్కడికి వేరే పనిమీద వచ్చిన కర్రి అచ్చిరెడ్డి స్వామి,ఆ స్వాములుని చూసి స్వామి ఎక్కడికి వెళుతున్నారు అని అడగగా శబరిమలైకి సైకిల్ యాత్ర చేస్తున్నాము అని ఈ రాత్రి స్వామివారి పూజకు మరియు రాత్రి బస చేయడానికి అనువైన స్థలం గురించి చూస్తానాము అని చెప్పడం తో కంగారుపడకండి స్వామి మా ఊరిలోని శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం ఉంది అని అక్కడ మీకు అన్ని విధాలా సదుపాయాలు ఉన్నాయి అని వారిని వెంటపెట్టుకుని అయ్యప్పస్వామి వారి ఆలయం నకు తీసుకువచ్చి ఆలయ చైర్మన్ మరియు గురుస్వామి సబ్బేళ్ళ రామారెడ్డి గురుస్వామి చెప్పగా వెంటనే వారికి గురుస్వామి సాయంత్రం



పూజకు మరియు వారికి వాడికి వారు అనంతరం విశ్రాంతి తీసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశారు.వారు ఉదయం లేవగానే వారికి మళ్ళీ వారికి అన్నీ ఏర్పాట్లు చేసి వారి పూజాకార్యక్రమాలు ముగించుకున్న తరువాత వారికి అల్పాహారం ఏర్పాటు చేశారు. తరువాత గురుస్వామితోపాటు బలభద్రపురం అయ్యప్పభక్తసమాజం వారు మరియు స్వాములు వారి యాత్ర పరిపూర్ణంగా పూర్తవ్వాలని ఆ అయ్యప్పస్వామి వారిని కోరుకున్నారు..

# మత్స్యకారులకు మృత్యువుగా ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే నిర్మించండి

**- సముద్రంలో గల్లంతై మృతి చెందిన సాయి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలి**

కాకినాడ, అక్టోబర్ 30 (నిజం ప్రతినిధి): కాకినాడలో బీచ్ రోడ్లో కుంభాభిషేకం గుడి వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మత్స్యకారుల ఉదయం 6 గంటల నుండి రహదారుల దిగ్బంధించి ఆందోళన చేశారు. మత్స్యకారులు చేస్తున్న ఆందోళనకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ మద్దతు తెలియజేసారు. ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి తరబడి మత్స్యకారులు జీవనోపాధి చేపల వేటకు వెళ్లడం అని. వారు తెల్లవారు జామునుండే వేటకు వెళ్లే సమయంలో బోట్ల నుండి వెళ్లేటప్పుడు కుంభాభిషేకం గుడి వద్దనున్న బ్రిడ్జి కింద నుంచి వెళు తుండగా బ్రిడ్జి హైట్ నిర్మాణం తక్కువగా ఉండడం కారణంగా అనేక ప్రమాదాలు జరిగి బోట్లు గుద్దుకుని కార్మికుల కిందపడి మృతి చెందుతున్నారని, కొత్త బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని అనేకసార్లు ప్రజాప్రతినిధులకి తెలియచేసిన పట్టించుకోలేదని ఆయన అన్నారు. బ్రిడ్జి కింద నుండి వెళ్లే సందర్భంలో ఇరుకుసందుగా ఉండటం వల్ల ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని, తుఫానులు, వర్షాలు వచ్చేటప్పుడు ఇంకా ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని బ్రిడ్జి నిర్మాణాన్ని విశాలంగా మార్చాలని ప్రమాదాలని అరికట్టాలని,మత్స్యకారులను ఆదుకోవాలని ప్రసాదన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్, ప్రసాద్, రాజు, లోవ, కుమార్, బద్రి, సింహాద్రి, కిరణ్, సాంబయ్య, యోహాను, మోసే తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీకి తీవ్ర అవమానం

కాకినాడ, అక్టోబర్ 30 (నిజం ప్రతినిధి): కాకినాడ కుంభాభిషేకం బీచ్ వద్ద మత్స్యకారులకు ప్రభుత్వం ప్రకటించిన సహాయం అందచేసేందుకు గురువారం కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) తో పాటు అధికారులు, నాయకులు వెళ్లారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీని మాత్రం వేదిక పైకి పిలవలేదు. దీంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎవరి ఆదేశాలు పాటిస్తున్నారు? ప్రోటోకాల్ ఏమైందని అధికారులపై ఆమె ఆగ్రహించారు. ఎమ్మెల్సీ పద్మశ్రీ వెళ్లిపోవడానికి తన కారులోకి వెళ్ళగా రావాలంటూ అధికారులు, టీడీపీ చోటా నాయకులు కోరారు. స్థానిక నాయకులను పిలిచిన తర్వాత చివరిలో తాను వెళ్ళిపోతున్నానని తెలిసి పైకి పిలిచారు అంటూ ఆమె వారిపై అసహనం వ్యక్తం చేశారు. ఆమె భర్త



నారాయణరావుని రావాలని కోరినా ఆయన కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇక్కడ ఎవరి చరిత్ర ఏమిటో నాకు అంతా తెలుసు అంటూ ఆయన కూడా ఎమ్మెల్సీ కారులోకి వెళ్లి అక్కడ నుంచి వెళ్లిపోయారు.

# ఈవీఎంల భద్రతకు చర్యలు..

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్.**

కాకినాడ, అక్టోబర్ 30 (నిజం ప్రతినిధి): ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్..రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ,ఎన్నికల శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం గోదాము



భద్రతను తనిఖీ చేసి, నివేదిక పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైసీపీ నేత సూర్య ప్రకాష్ డిమాండ్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కె. గంగవరం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో అక్టోబర్ 30..నిజం చెపుతాం న్యూస్... కె. గంగవరం మండలంలో మొంథా తుఫాన్ తాకిడికి దెబ్బతిన్న వరి చేలను రామచంద్రపురం వైసీపీ ఇంచార్జి పిల్లి సూర్యప్రకాష్ గురువారం పరిశీలించారు.మండలంలోని పాణింగపల్లి, సత్యవాడ,పామర్రు, కూళ్ళ గ్రామాల రైతులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులను ఆదుకోవాలని సూర్య ప్రకాష్ డిమాండ్ చేసారు. ఖరీఫ్ వరిచేలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం జరిగేలా వైసిపి పోరాటం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు, మండల కన్వీనర్ పెట్టా శ్రీనుతో పాటు



వైసీపీ కి చెందిన సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, అనుబంధ విభాగ అధ్యక్షులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏలేరు జలాశయం పరివాహక ప్రాంతంలోని ప్రాంతాన్ని పరిశీలించిన - జిల్లా కలెక్టర్ శన్మోహన్ సంగిలి, ఎమ్మెల్యే సత్యప్రభ.

కాకినాడ, అక్టోబర్ 30 (నిజం ప్రతినిధి):మొంథా తుఫాను కారణంగా ఎగువ ప్రాంతాల నుంచి ఏలేరు జలాశయంలోకి భారీగా నీరు చేరడంతో గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో కలిసి ఏలేరు జలాశయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏలేరు జలాశయంలో ప్రస్తుత నీటిమట్టం, ఎగువ నుంచి జలాశయంలో చేరుతున్న నీరు,



దిగువకు విడుదల చేస్తున్న నీరు వివరాలు, ఏలేరు జలాశయం పరివాహక ప్రాంతంలోని కాలువల పరిస్థితిని జలాశయం ఇంజనీర్లు, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగా అడ్డతీగల, ఒమ్మింగి ఇతర ఏజెన్సీ ప్రాంతాల్లో పడ్డ వర్షం కారణంగా ఏలేరు జలాశయానికి అధిక సంఖ్యలో నీరు చేరిందన్నారు. దినితో జలాశయం నీటిమట్టం దాదాపుగా 22 టి ఏం సి లకు చేరుకోవడంతో దిగువకు నీరు విడుదల చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. మరోపక్క జిల్లాలో వర్షాలతో కాలువలు అన్ని నీటితో నిండుకుని ఉన్నాయన్నారు. ఏలేరు నుంచి దిగువకు నీరు విడుదల చేయడంతో కిర్లంపూడి, పిఠాపురం, గొల్లప్రోలు, సామర్లకోట కెనాల్ వెంబడిఉ న్న రోడ్లపైకి నీరు చేరుకుందన్నారు. ఈ నీటి ప్రవాహంతో 6 వేల హెక్టార్లలో పంట దెబ్బతిన్నట్టు ఆయన తెలిపారు. మొంథా తుఫాను కారణంగా దాదాపుగా పంట పూర్తయిన 16 వేల హెక్టార్లలో పంట దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేసామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏలేరు జలాశయం నుంచి నేడు 7 వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో నీరు ఇళ్లలోకి చేరకుండా పటిష్ట



చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. దీనిపై రైతులు, ప్రజలు ఆందోళన చందాల్సిన పనిలేదని, ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తలతో వ్యవహరిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ.. ఏలేరు పరివాహక ప్రాంత రైతులకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జలాశయం నుంచి క్రమం క్రమంగా దిగుకు నీటిని విడుదల చేయడం జరిగుతుందన్నారు. జలాశయంలోకి ఎగువు నుంచి వస్తున్న నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ దిగువనున్న రైతులను ప్రజలను అప్రమత్తం చేస్తున్నారన్నారన్నారు. దీని ద్వారా ఎక్కడ సమస్యలు తలెత్తుతకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్తిపాడు, కిర్లంపూడి.. దివిలి మీదుగా పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలోని దబ్బా కాలువ బ్రిడ్జ్ వద్ద నీటి ప్రవాహాన్ని.. రెవెన్యూ , ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం ఆర్డీవో కె.శ్రీరమణి, జల వనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కె. గోపీనాథ్, డీఈలు ఎ. రవికుమార్, ఎ.జనార్థన్, కె.శ్రీకాంత్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం

సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ నియామకాన్ని కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ భూషణ్ ఆర్. గవాయ్ సిఫార్సు మేరకు ఈ నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. 2025 నవంబర్ 24వ తేదీ నుంచి జస్టిస్ సూర్యకాంత్ నియామకం అమల్లోకి వస్తుందని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది.ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ 2025 నవంబర్ 23న 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిని తదుపరి సీజేఐగా నియమించే సంప్రదాయం ప్రకారం, జస్టిస్ గవాయ్ తన తర్వాత జస్టిస్ సూర్యకాంత్ పేరును సిఫార్సు చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 (2) ప్రకారం రాష్ట్రపతి ఈ నియామకాన్ని ఆమోదించినట్టు కేంద్ర న్యాయ శాఖ తన నోటిఫికేషన్‌లో పేర్కొంది.జస్టిస్ సూర్యకాంత్ భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపడతారు. ఆయన దాదాపు 14 నెలల పాటు ఈ పదవిలో కొనసాగి, 2027 ఫిబ్రవరి 9న పదవీ విరమణ చేస్తారు.జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. హిసార్‌లోని ప్రభుత్వ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి, రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ విశ్వవిద్యాలయం నుంచి 1984లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. అదే ఏడాది హిసార్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించి, మరుసటి ఏడాది చండీగఢ్‌కు మారి పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. ఆయన అతి పిన్న వయసులోనే 2000 జులై 7న హర్యానా అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యారు.

# ఆర్ఎస్ఎస్ గుప్పిట్లోకి విద్యా వ్యవస్థ

2014లో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది మాసాల్లోనే అప్పటి విద్యామంత్రి స్మృతి ఇరానీ%ౌ%ఆర్ఎస్ఎస్ లోపాయికారీ అనుబంధ సంస్థల నాయకులతో జనాంతికంగా సమావేశాలు జరుపుతున్నట్టు వార్తలు వచ్చాయి. మోడీ సర్కారు వచ్చాక మొదటి ఆరు నెలల కాలంలో ఆరు సమావేశాలు జరిగినట్టు 2014 నవంబర్ 23న 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' వెల్లడించింది. ఇలాంటి ఒక సమావేశంలోనే పాల్గొన్న ఒక వ్యక్తి చెప్పిన సంగతి ఆ పత్రిక పేర్కొంది. తన పేరు వెల్లడించలేదు. ఎన్‌డిఎ 1 (అంటే 1999-2004 మధ్య వాజ్‌పేయి ప్రభుత్వం) హయాంలో ప్రచారం చాలా ఎక్కువ జరిగింది గానీ పని తక్కువని ఆర్ఎస్ఎస్ సర్‌కార్యవా%ఎ% సురేష్ సోనీ ఆ సమావేశాలలో మాట్లాడుతూ చెప్పారట. 'ఈసారి మనం చాలా పని చేయాలి గనక మీరు దయచేసి పెద్దగా ప్రచారం చేయకండి' అని సోనీ కోరారట.ఇంతకూ విద్యామంత్రి కలుసుకుంటున్న ఈ సంస్థలేవి? విద్యా విధానంపై ఆర్ఎస్ఎస్ ఆసక్తి ఏమిటి, ఎందుకు? గత పదకొండేళ్ల బిజెపి పాలనలో ఈ ప్రశ్నలు కొన్నింటికి స్పష్టమైన సమాధానాలు దొరికాయి. అప్పటి నుంచి ఇప్పటికి అనేకమంది కేంద్ర విద్యామంత్రులు వచ్చారు, పోయారు. అనేక కుదుపులు, మలుపులతో ఒక నూతన విద్యావిధానం (ఎన్ఇపి) రూపొందించబడింది. అది చాలా స్పష్టంగా ఆర్ఎస్ఎస్ హిందూత్వ ముద్రతో తయారైంది. ప్రాచీన నాగరికతా విలువలు, సాంస్కృతిక ఏకత, దేశభక్తి, నైతిక మూలాల వంటి ఉదాత్త పదజాలం ముసుగులో అది రూపొందింది. ఈ విధానంలో కార్పొరేట్లతో కరచాలనానికి చోటు కల్పించిన తీరు మాత్రం పవిత్రంగా ఏమీ లేదు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు విద్యగరపడం ఒక ప్రధాన బాధ్యతగా వుంటుంది గానీ ఇందులో ఆ పని అక్రమ ప్రైవేటు బేహారులకు అప్పగించబడింది.అయితే దేశమంతటా అనుమానం వున్నప్పటికి అంత బాగా తెలియని విషయం ప్రాథమిక దశ నుంచి పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాల వరకూ మొత్తంగా హస్తగతం చేసుకున్న తీరు. ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలకు సంబంధించిన సభ్యులను నియమించడం ద్వారా ఇది జరిగింది. స్కూల్ టీచర్ల నుంచి వైస్ ఛాన్సలర్ల వరకూ విద్యా పరిశోధనా సంస్థల డైరెక్టర్ల నుంచి స్వయం పాలక సంస్థల అధిపతుల వరకూ విద్యాసంస్థలను గుండుగుత్తగా కబళించడం పచ్చిగా జరిగిపోయింది. అధ్యయనాలు, పరిశోధనల దారి మరల్చేందుకు ఈ నియామకాలు దారితీశాయి. పరస్పర ప్రాపకం, ఆశ్రిత పక్షపాతంతో విద్యావ్యవస్థను విషపూరితం కావడానికి కారణమైంది.విద్యా వ్యవస్థ దారి మళ్లింపులో మరో అంశం ఎన్‌సిఇఆర్‌టి, సిబిఎస్ఇ, వివిధ రాష్ట్రాల విద్యా బోర్డుల వంటి సంస్థలు చేపట్టిన పాఠ్యాంశాలను తిరగదోడడం. ఈ మార్పునకు ప్రాథమిక లక్ష్యం చరిత్ర విభాగమే. మొఘలుల యుగం, స్వాతంత్ర్య పోరాటం రెండూ మొత్తంగా కత్తిరింపులకు గురైనాయి. స్కూళ్ల పాఠ్యపుస్తకాలలోనూ ఉన్నత విద్యా సిలబస్‌లోనూ వాటిని మళ్లీ రూపొందిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ చెప్పే ముస్లిం వ్యతిరేక వైఖరికి అనుగుణంగానూ ఇతర హిందూత్వ అనుకూలతలను చరిత్రలో జొప్పించే విధంగానూ ఇది జరుగుతున్నది. వాస్తవానికి ఈ పరిణామాల చరిత్రలో వారి పాత్ర చాలా అప్రధానమైంది.విద్యావ్యవస్థను ఆర్ఎస్ఎస్ కైవసం చేసుకునే క్రమంలో- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్ఎస్ఎస్ ప్రేరిత సంస్థలు చురుగ్గా చేయడానికి ఆర్థిక మద్దతు అందించడం అనే అంశం అతి తక్కువగానే దృష్టిలోకి వచ్చింది. ఇది చాలా విధాలుగా జరుగుతుంది. వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు స్పాన్సర్ చేయడం, తమకు అవసరమైన అంశాలపై స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం నుంచి ఆర్ఎస్ఎస్ ప్రేరిత సంస్థలు తయారుచేసిన పుస్తకాలను పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించడం వరకూ జరుగుతున్నది. ఈ ప్రక్రియలో రెండు ప్రయోజనాలున్నాయి. అది ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలకు డబ్బు సమకూరుస్తుంది. మరోవైపు విషతుల్యమైన వారి సైద్ధాంతిక భావజాలాన్ని వ్యాపింపచేస్తుంది. అనేక సంస్థలు ఈ కోవలోకి వస్తాయి. అవేంటో ఓ సారి చూద్దాం.ఆర్ఎస్ఎస్ 32 సంస్థలకు ఆ విధమైన గుర్తింపునిచ్చింది. అంటే వాటి ప్రతినిధులు 'అఖిల భారత ప్రతినిధి సభ' అనే ఆర్ఎస్ఎస్ జాతీయ వేదికలో వుంటారు. ఈ సంస్థల అగ్రపదాధికారులు ఏడాదికో సారి సమన్వయ భైఠక్ జరుపుతారు. అత్యున్నత నేత సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్, ఆయన కార్యనిర్వాహక సహాయకుడు దత్తాత్రేయ హెూసబ్లే తదితరులతో సహ దీనికి అధ్యక్షత వహించి నడిపిస్తారు. ఈ ఏడాది సెప్టెంబరు మొదట్లో రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జరిగిన సమావేశం ఇదే. గత ఏడాది కేరళలోని పాలక్కాడ్‌లో జరిగింది. విశేషమేమంటే ఈ 32 సంస్థల్లో బిజెపి కూడా ఒకటిగా పరిగణించబడుతుంది. బిజెపి అధ్యక్షుడు జె.పి నడ్డా సైతం పైన పేర్కొన్న సమావేశాలకు హాజరైనారు.మోడీ ప్రభుత్వం పగ్గాలు చేపట్టాక ఆ 32 అనుబంధ సంఘాలను ఆరు విభాగాలుగా చేయడం మంచిదని ఆర్ఎస్ఎస్ భావించింది. అవే సమూహాలు. అవి పని చేసే రంగాలూ, క్షేత్రాలను బట్టి ఈ విభజన. ఆర్థిక, సేవా, శిక్ష (విద్య), సురక్ష, జన, విచార (ఆలోచన) అన్నవే ఆ ఆరు. ఈ విభాగాలు సంబంధిత మంత్రిత్వ శాఖలతో సమన్వయం చేసుకుని సూచనలు చేస్తాయనేది ఇక్కడ ఆలోచన. ఇందులోని విద్యావిభాగం మంత్రులు అధికారులు ఇంకా ఈ విషయంలో ప్రమేయం గలవారితో వరుసగా సమావేశాలు జరపడానికి నేపథ్యమిదే.ఈ విద్యా బృందంలో ఎవరెవరున్నారు? మీడియా నివేదికలను బట్టి 10 లేదా 11 సంఘాలున్నాయి. అవేంటో చూడ్డం అవగాహనకు దోహదకారి అవుతుంది.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి): ఇది ఆర్ఎస్ఎస్ విద్యార్థి విభాగం. 1948లో ఏర్పడింది. ప్రధానంగా ఉన్నత విద్యాకేంద్రాలలో పని చేస్తుంది. 24 మంది ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌లు దీంట్లో పనిచేస్తారు. మోడీ సర్కారు వచ్చాక ఆర్ఎస్ఎస్ తరపున 'దుమార సమూహం'గా దీని పాత్ర పెరిగింది. విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపాళ్లు విశ్వవిద్యాలయాలోని ఇతర అధికారులపై దాడులలో పాల్గొంది (జెఎన్‌యులో చూసిందదే.). ఆర్ఎస్ఎస్ ను వ్యతిరేకించేవారి కార్యక్రమాలను విచ్ఛిన్నం చేస్తుందివిద్యా భారతి: దీన్ని భారతీయ శిక్షా సంస్థాన్ అని కూడా అంటారు. అధికారికంగా గుర్తింపు పొందిన 15 వేల పాఠశాలలు నిర్వహిస్తున్నది. అంతేగాక గిరిజన ప్రాంతాల్లో 4000 ఏకల్ శిక్షా కేంద్రాలు (స్నేహపూరక ఏకోపాధ్యాయ పాఠశాలలు) పట్టణ పేదల ఆవాసాల్లో 5000 సంస్కార కేంద్రాలు నడిపిస్తుంది. ఈ రెండు తరహా సంస్థల్లోనూ 'నైతిక సాంస్కృతిక' విద్యాబోధన అంటుంది. 60 సాంకేతిక సంస్థలు కాలేజీలను కూడా విద్యా భారతి (వి.బి) నిర్వహిస్తుంది. 1977లో ప్రారంభమైన వి.బి లో 50 మందికి పైగా ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌లు పనిచేస్తుంటారని సమాచారం. పాఠశాలల ద్వారా ఆర్ఎస్ఎస్ భావజాల వ్యాప్తికి సాధనంగా ఇది వుంటుంది. "హిందూత్వకు నిబద్ధమై, దేశభక్తి భావంతో ప్రేరణ పొందిన యువతరాన్ని తీర్చిదిద్దేలా జాతీయ విద్యా వ్యవస్థను పెంపొందించడం" తన లక్ష్యంగా వి.బి ప్రకటించుకున్నది. కురుక్షేత్ర (హర్యానా)లో విద్యాభారతి సంస్కృత శిక్షా సంస్థాన్ ద్వారా భారతీయ (హిందూ) సంస్కృతిని పెంపొందిస్తున్నట్టు కూడా వి.బి చెబుతుంది. బడిపిల్లల కోసం వివిధ భాషల్లో పుస్తకాలు ముద్రించే ప్రధాన బాధ్యత కూడా దీనిదే. దేశం కోసం తాము దేశంలోని 127 సరిహద్దు జిల్లాల్లో 323 తాలూకాల్లోనూ 167 చోట్ల 211 స్కూళ్లను నిర్వహిస్తున్నట్టు వి.బి ప్రకటించుకుంది. సైనిక్ స్కూళ్లను ఎన్‌జివో లకు ప్రైవేటు సంస్థలకు అప్పగించాలన్న మోడీ ప్రభుత్వ పథకం కింద వి.బి కి ఏడు సైనిక పాఠశాలల నిర్వహణకు అవకాశం లభించింది. అనేక విధాలైన పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌లను కూడా అది నడిపిస్తోంది అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్: 1988లో స్థాపించబడింది. 35 రాష్ట్ర స్థాయి, 50 విశ్వ విద్యాలయాల స్థాయి ఉపాధ్యాయ సంఘాల సమాఖ్యగా వుంది. ఇందులో ప్రాథమిక టీచర్ల నుంచి యూనివర్సిటీ అధ్యాపకుల దాకా వున్నారు. విద్యారంగంలో సమాజంలో సాంస్కృతిక జాతీయత భావనను ప్రచారం చేయడం లక్ష్యంగా ప్రకటించుకుంది.అఖిల భారతీయ ఇతిహాసిక్ సంకలన్ యోజన: భారత దేశ చరిత్రను తిరగరాయడంలో నిమగ్నమైన సంస్థ. 1994లో ఏర్పడిన ఈ సంస్థ భారత దేశ అసలైన చరిత్రను కూర్చడం, ప్రస్తుత చరిత్ర రచనలో నిర్మాణంలో తేడాలు, తప్పులుగా తాము చెప్పేవాటిని సరిదిద్దడం, 'ఆర్య జాతి ఆక్రమణ సిద్ధాంతం' వంటి వాటిని మార్చడం పనిగా పెట్టుకుంది. వేదాలలోని సరస్వతి నదిపై పరిశోధన, పుణ్యక్షేత్రాల చరిత్ర కూర్పు, పురాణాల నుంచి చరిత్ర వంటి పరిశోధనలు చేస్తుంటుంది. అనేక పుస్తకాలు ప్రచురించింది. చరిత్ర పాఠాల బోధకులు, ఇతర మేధావులు ఇందులో సభ్యులుగా వున్నారు. భారత ప్రభుత్వ సంస్థగా వున్న 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రిసెర్చ్' (ఐసిహెచ్ఆర్) ఇందుకు సంబంధించిన ప్రాజెక్టులకు సహాయం చేస్తున్నట్టు చెబుతారు.శిక్షా సంస్కృతి ఉత్థాన్ న్యాస్: శిక్షా బచావో ఆందోళన నుంచి పుట్టిన ఈ సంస్థ భారత విద్యా వ్యవస్థలోని తప్పులను, వక్రాలను సరిచేస్తానంటుంది. విద్య ద్వారా భారతీయ విలువలను, విద్యార్థుల శీలాన్ని పెంపొందించి వారిలో ప్రాచీన సాంస్కృతిక వారసత్వాన్ని నింపడం లక్ష్యంగా చెబుతుంది. వేదగణితం నుంచి విద్య పర్యావరణ సంప్రదాయాల వంటి వాటిపై పుస్తకాలు ప్రచురిస్తుందిఅఖిల భారతీయ సాహిత్య పరిషత్: 1966లో ఏర్పడింది. భారతీయ సాహిత్య భాషల సముద్ధరణ కోసం 22 రాష్ట్రాలలో శాఖలతో పని చేస్తున్నట్టు చెప్పుకుంటుంది. జాతీయ వాదం, ఉత్తమ సాహిత్యం ప్రోత్సహించం కోసం డజన్ల పుస్తకాలు తీసుకొచ్చింది.

# విద్యార్థులు నిత్యం ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని నేర్చుకోవాలి..





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 30 (నిజం చెపుతాం)గురువారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు కలెక్టర్ ఘన స్వాగతం పలికి కళాశాలలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలోని తరగతి గదులు, ల్యాబ్ లు సహా ఇతర సదుపాయాలను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని ఆరా తీశారు. బోధన సౌకర్యాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల గురించి అధ్యాపకులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ఆవరణలో నిర్మితమైన హాస్టల్ భవనాన్ని సందర్శించి అందులో విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. రెండు మూడు రోజుల్లో హాస్టల్ భవనాన్ని ప్రారంభించి విద్యార్థులకు వసతి కల్పించే విధంగా అన్ని సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టల్ ఆవరణలో మొక్కను నాటారు.అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ పాటిస్తూ ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఉన్నత స్థాయికి చేరి తర్వాతి తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, కాబట్టి విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఈ దశ ఎంతో కీలకమని ఇప్పుడు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయిల్లో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని ఆ దిశగా చదువుకోవాలన్నారు. గతంలో హాస్టల్ విషయంలో ఇబ్బంది ఉండేదని, ఇప్పుడు ఇక్కడే వసతి గృహం కూడా ప్రారంభం కాబోతోందని తెలియజేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడ వచ్చి చదువుకునే విద్యార్థులకు ఈ కళాశాల ఆహ్లాదకర వాతావరణాన్ని అందించే విధంగా కాపాడుకోవాలన్నారు. కలెక్టర్ కళాశాల సందర్శనకు వచ్చిన సందర్భంగా సిబ్బంది కలెక్టర్ ని శాలువాతో సత్కరించి మొమెంటో అందజేశారు.కళాశాల ప్రిన్సిపల్ జయచంద్ర, అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆంజనేయులు, మునిసిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# జాతీయ సమైక్యత దినోత్సవం,2కే రన్ నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 30 (నిజం చెపుతాం)గురువారం సాయంత్రం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న 2కే రన్ నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.శుక్రవారం ఉదయం 7 గంటలకు వనపర్తి పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి రన్ ప్రారంభమై ఆర్డీఓ కార్యాలయ చౌరస్తా నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ముగుస్తుందన్నారు.ఈ రన్ లో విద్యార్థులు, ఉద్యోగులు,క్రీడాకారులు, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. క్యాడెట్లు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.రన్ లో పాల్గొనే





అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మంచి నీరు, పళ్లు, రోడ్ల క్లియరెన్స్, అంబులెన్స్, డి. జె సౌండ్ తదితర ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అడిషనల్ ఎస్పీ వీరా రెడ్డి, డి. ఈ. ఓ అబ్దుల్ ఘని, యువజన సర్వీసులు, క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పోలీస్ ఆర్.ఐ., ఎస్.ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులు శరవేగంగా చేపట్టాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 30 (నిజం చెపుతాం)గురువారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న ముప్పై పడకల ఆసుపత్రి స్థలం తో పాటు నిర్మాణ మ్యాప్ ను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. నూతన భవన నిర్మాణ పనులు చేపడుతున్న నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పక్కన ఉన్న భవనాల్లోకి తరలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి వేగంగా భవన నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ వైద్యాధికారులతో మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, టీబీ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్ వివరాలను హెల్త్ యాప్ లో అప్డేట్ చేయాలని ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఇతర వైద్యాధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఆయుధాల సంరక్షణ ప్రతి పోలీసు బాధ్యత

**- రావుల గిరిధర్, ఐపీఎస్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 30 (నిజం చెపుతాం)ఆయుధాల తనిఖీ చట్టం ప్రకారం, వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం రోజు హైదరాబాద్ డిజిపి కార్యాలయం నుండి వచ్చిన డీఎస్పీ, శ్రీనివాసులు ఆయుధాల తనిఖీ బృందం వనపర్తి జిల్లా సాయుధ దళ పోలీసు కార్యాలయంలోని ఆయుధాలను సమగ్రంగా తనిఖీ చేశారు.తనిఖీ సందర్భంగా ఆయుధాల సంరక్షణ, రికార్డుల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, ఆయుధాల వినియోగ విధానాలను బృందం క్షుణ్ణంగా పరిశీలించి, డీఎస్పీ,శ్రీనివాసులు ఆయుధాల వివరాలు, రికార్డులు, భద్రతా చర్యలపై తనిఖీ వివరణ ఎస్పీ కి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...."ఆయుధాల భద్రత పట్ల ప్రతి సిబ్బంది అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. ఆయుధాల సంరక్షణ, వినియోగం విషయంలో చట్టపరమైన నిబంధనలు, భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలి. ప్రతి సిబ్బంది తన విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాభావంతో వ్యవహరించటం ద్వారా మాత్రమే పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరుగుతుంది. సాయుధ దళం అనేది పోలీసులు వ్యవస్థకు బలమైన వెన్నెముక లాంటిది. క్రమశిక్షణ, ఏకత్వం, మరియు సమగ్రతతో విధులు నిర్వర్తించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం, భద్రతా భావం మరింత బలపడుతుంది. ఆయుధాల వినియోగంపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సిబ్బంది ప్రావీణ్యం, పనితీరు మరింత మెరుగవుతాయని తెలిపారు."తనిఖీ బృందం అధికారులు వనపర్తి సాయుధ దళ పోలీసుల పనితీరు, ఆయుధాల సంరక్షణ విధానాలపై సంతృప్తి వ్యక్తం చేయడం గర్వకారణం. ఈ స్థాయి క్రమశిక్షణ, నిబద్ధత కొనసాగాలని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి,ఆయుధాల తనిఖీ బృందం అధికారి, ఏ ఆర్ డిఎస్పీ, శ్రీనివాసులు, వనపర్తి రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్,తనిఖీ బృందం సిబ్బంది, ఏ ఆర్ ఎస్సై,రహమాన్, హెడ్ కానిస్టేబుళ్లు, వెంకట అప్పారావు,అరవింద్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## హీరోయిన్‌గా మహేశ్‌బాబు మేనకోడలు

తెలుగు చిత్రపరిశ్రమకు మరో హీరోయిన్ దొరికేసింది. సూపర్‌స్టార్ కృష్ణ ఘట్టమనేని వంశం నుంచి తొలిసారి హీరోయిన్‌గా జాన్వీ స్వరూప్ ఇండస్ట్రీలో అడుగు పెడుతోంది. మహేశ్‌బాబు మేనకోడలు, మంజుల కుమార్తె జాన్వీ సినిమాల్లోకి వస్తున్నట్టు చాలాకాలంగా ప్రచారం జరుగుతోంది. బుధవారం జాన్వీ పుట్టినరోజు. ఈ సందర్భంగా తన కూతురి తెరంగేట్రం గురించి మంజుల అధికారికంగా వెల్లడించారు. ఈ మేరకు ఆమె సోషల్‌మీడియాలో పంచుకున్న జాన్వీ ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. సంప్రదాయ లుక్ నుంచి మోడరన్ గ్లామర్ వరకు అన్నింటా మెరిసిపోయే లేలేత అందాలు జాన్వీ సొంతం. జాన్వీ ఎలాంటి హడావుడి లేకుండా తన ప్రయాణాన్ని ప్రారంభించింది. కొన్ని ఫొటోలు, కొన్ని టెస్ట్ రీల్స్ ద్వారానే తన చార్మ్ చూపించింది. ఇండస్ట్రీ వర్గాలు ఆమెను 'ఇటీవలి తెరపై కనిపించే అత్యంత అందమైన అమ్మాయి'గా అభివర్ణి స్తున్నాయి.

# ప్రభాస్‌కు విలన్‌గా కొరియన్ స్టార్!



ప్రభాస్ పాన్‌ఇండియా రెబల్ స్టార్‌గా అభిమానుల ఆదరాభిమానాలు చూరగొంటూ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఆయన కథానాయకుడిగా మారుతి దర్శకత్వం వహిస్తున్న 'ది రాజాసాబ్' సంక్రాంతికి విడుదల కానుంది. దర్శకుడు హను రాఘవపూడితోనూ ఓ ప్రాజెక్ట్ చేస్తున్నాడీ డార్లింగ్. ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో 'సలార్2', నాగ్‌అశ్విన్‌తో 'కల్కి2' చేయాల్సి ఉంది. వీటి మధ్యలో సందీప్ వంగా కాంబో లో రాబోయే 'స్పిరిట్' పట్టాలెక్కనుంది. ఇటీవలే బాలీవుడ్ ముద్దుగుమ్మ త్రిప్తి డిమ్రీని హీరోయిన్‌గా ఎంపికైన సంగతి తెలిసిందే. అయితే, ఈ సినిమాలో విలన్‌గా ఓ హాలీవుడ్ స్టార్ నటిస్తున్నాడని తెలుస్తోంది. కొరియన్ స్టార్ హీరో డాన్‌లీ 'స్పిరిట్'లో ప్రభాస్‌తో తలపడనున్నారని సమాచారం. ఈ విషయంలో చిత్రయూనిట్ నుంచి అధికారిక ప్రకటన మాత్రం రాలేదు కానీ, కొరియన్ మీడియాలో వార్తలొస్తున్నాయి. మరోవైపు అభిమానులు సైతం ప్రభాస్ సినిమాలో డాన్ లీ పక్కా అంటూ కన్ఫర్మ్ చేస్తున్నారు.

## రజనీ, అమితాబ్‌లా వినోదం పంచే అరుదైన నటుడు రవితేజ

రవితేజ, శ్రీలీల జంటగా నటిస్తున్న చిత్రం 'మాస్ జాతర'. సినిమా రచయిత భాను భోగవరపు దర్శకత్వంలో ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. అక్టోబర్ 31న థియేటర్లలోకి రానున్న నేపథ్యంలో మేకర్స్ ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టార్ హీరో సూర్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో సూర్య మాట్లాడు తూ.. "రవితేజ అభిమానులను, నా ఫ్యాన్‌ను ఇలా చూడటం ఆనందంగా ఉంది. అభిమానుల మధ్య లో జరిగే ఇలాంటి వేడుకకు హాజరవ్వడం నాకిష్టం. రవితేజతో నాది 20 ఏళ్ల అనుబంధం. ఈరోజు ఒక ఫ్యాన్‌బాయ్‌లా మాట్లాడుతున్నా. ఆయన పేరు వింటేనే ఆనందం కలుగుతుంది. ఎనర్జీ మనిషి రూపంలో ఉంటే అది రవితేజ. తెరపై ఒక కామన్ మ్యాన్‌ను కింగ్ సైజ్‌లో సహజంగా చూపించాలంటే అది రవితేజకే సాధ్యమవుతుంది. తన సహజ నటనతో పాత్రకు ప్రాణం పోస్తారు. ఆయన నటనకు నేను అభిమానిని. నవ్వించడం చాలా కష్టం. కానీ, రవితేజ మాత్రం తనదైన శైలిలో చాలా తేలికగా ఎన్నో ఏళ్లుగా వినోదాన్ని పంచుతున్నారు.




## 'బిగ్‌బాస్' షో సల్మాన్ ఖాన్ రెమ్యునరేషన్‌పై ప్రచారం

బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ హిందీ 'బిగ్‌బాస్' రియాలిటీ షో పారితోషికం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. సల్మాన్ ఖాన్ పారితోషికం రూ. 200 కోట్ల వరకు ఉంటుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. సీజన్ 4 నుంచి ప్రస్తుతం ప్రసారమవుతున్న సీజన్ 19 వరకు ఆయనే వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఆయన ప్రతి సీజన్‌కు రూ. 150 కోట్ల నుంచి రూ. 200 కోట్ల వరకు తీసుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ ప్రచారంపై రియాలిటీ షో నిర్మాత రిషీ నెగి స్పందించారు. రెమ్యునరేషన్



ఎంతైనా సల్మాన్ ఖాన్ దానికి అర్హుడేనని ఆయన అభిప్రాయపడ్డారు. సల్మాన్, ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్‌ల మధ్య ఒప్పందం ఉందని, అందుకే ఆయన పారితోషికం గురించి తాను చెప్పలేనని అన్నారు. సల్మాన్ ఖాన్ ఈ షోతో ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యారని, హోస్టింగ్ ఆపేస్తానని ఆయన పలు సీజన్లలో చెప్పినప్పటికీ, మళ్లీ ఆయనే చేస్తుండటం తమ అదృష్టమని రిషీ నెగి వ్యాఖ్యానించారు.

## "అవార్డు కొనుక్కున్నాడు" ఆరోపణలపై ఘాటుగా స్పందించిన అభిషేక్ బచ్చన్

బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ తనదైన శైలిలో విమర్శలకు సమాధానమిచ్చి మరోసారి వార్తల్లో నిలిచారు. ఇటీవల 'ఐ వాంట్ టు టాక్' చిత్రానికి గాను ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డు అందుకున్న ఆయన, ఆ అవార్డును కొనుగోలు చేశారంటూ వచ్చిన ఆరోపణలను గట్టిగా తిప్పికొట్టారు. తన విజయాలన్నీ చెమటోడ్చి సంపాదించినవేనని స్పష్టం చేశారు. ప్రతిష్ఠాత్మక ఫిలింఫేర్ అవార్డుల వేడుకలో, 'ఐ వాంట్ టు టాక్' సినిమాలోని నటనకు అభిషేక్, 'చందూ చాంపియన్' చిత్రానికి కార్తీక్ ఆర్యన్ సంయుక్తంగా ఉత్తమ



నటుడి పురస్కారాన్ని గెలుచుకున్నారు. అయితే, ఈ విజయంపై ఓ విమర్శకుడు స్పందిస్తూ.. "ఎవరూ చూడని సినిమాకు అభిషేక్ అవార్డు కొనుక్కున్నాడు" అని సోషల్ మీడియాలో ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి.



## అందాల సుందరి ఆయేషా జాడలేదే

ఏ సినిమాకైనా ప్రత్యేకమైన ఆకర్షణ హీరోయిన్ అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే హీరోయిన్ ఆ సినిమాలో అందరి కంటే గ్లామరస్ గా కనిపిస్తుంది. పాటల్లో .. డాన్సులలో రొమాంటిక్ గా కనిపిస్తూ కవ్విస్తుంది. అలాంటి సినిమాలలో హీరోయిన్ కంటే మరొకరు గ్లామరస్ గా కనిపించే అవకాశాలు తక్కువగా ఉంటాయి. అలాగే హీరోయిన్ గురించి కాకుండా ఆ సినిమాలోని వేరే బ్యూటీని గురించి ఆలోచించే సందర్భాలు కూడా చాలా అరుదుగానే ఉంటాయి. అలా ఒక చిన్న పాత్రలో మెరిసిన బ్యూటీని చూసి కుర్రకారు మనసు పారేసుకుంది. ఇంతకాలం ఈ సుందరిని పెట్టుకోకుండా ఇంతమంది ఇన్నేసి సినిమాలు తీసేశారా అనుకుని ఆశ్చర్యపోయారు. ఎవరామె అనుకుంటూ సెర్చ్ చేశారు. అంతగా అందరి హృదయాలను చిలికేసిన ఆ మనోహరి పేరే ఆయేషా ఖాన్. 'ఓం భీమ్ బుష్' సినిమాలో ఆమెను చూసిన కుర్రాళ్లకు కొన్ని రోజుల పాటు కుదురు లేకుండా పోయింది. హాట్ లుక్స్ తో ఆకట్టుకునే ఈ సుందరి ఇంకా ఇక్కడ వరుస సినిమాలు చేయడం ఖాయమని అంతా అనుకున్నారు. అందానికీ .. ఆకర్షణకి ఆయేషా ఖాన్ కేరాఫ్ అడ్రస్ గానే కనిపిస్తుంది. విశాలమైన కళ్లతో ఆమె చేసే విన్యాసాలకు కుర్రాళ్లంతా పట్టుబడిపోయారు.

## ఒకేరోజు రెండు బ్లాక్ బస్టర్ సినిమాలు ఓటీటీలో



ఒకే రోజున రెండు బ్లాక్ బస్టర్ సినిమాలు ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి రావడానికి సిద్ధమయ్యాయి. ఒకటి రిషబ్ శెట్టి కథానాయకుడిగా నటించిన 'కాంతార చాప్టర్ -1' అయితే, మరొకటి కల్యాణి ప్రియదర్శన్ ప్రధానమైన పాత్రను పోషించిన 'లోకా - చాప్టర్ 1: చంద్ర'. ఒకటి 800 కోట్లకుపైగా వసూళ్లను రాబట్టిన కన్నడ సినిమా అయితే, మరొకటి 300 కోట్లకి పైగా కొల్లగొట్టిన మలయాళ మూవీ. ఈ రెండు సినిమాలు ఈ నెల 31వ తేదీ నుంచి ఓటీటీ ప్రేక్షకులను పలకరించనున్నాయి.'కాంతార చాప్టర్ -1' సినిమా ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ వారు దక్కించుకున్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి ఈ సినిమాను కన్నడతో పాటు, తెలుగు .. తమిళ .. మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ చేయనున్నారు. 'కాంతార' అడవులను ఆక్రమించడానికీ .. అక్కడి గిరిజనులను అణగదొక్కడానికి ఒక రాజు ప్రయత్నిస్తాడు. అడవినీ .. తనవారిని కాపాడుకోవడానికి ఆ నాయకుడు ఏం చేశాడు? అనేదే కథ. ఇప్పటికీ థియేటర్స్ లో ఆడుతున్న ఈసినిమా ఓటీటీ కి వస్తుండటం విశేషం. ఇక 'లోకా - చాప్టర్ 1: చంద్ర' విషయానికి వస్తే, దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమాకి డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాలో చంద్ర అనే పాత్రలో కల్యాణి ప్రియదర్శన్ నటించింది. అతీంద్రియ శక్తులను దాచిపెట్టి ఒక సామాన్య యువతిగా రోజులు గడుపుతూ ఉంటుంది. చంద్రపై మనసు పారేసుకున్న సన్నీ, ఆమెకి అతీంద్రియ శక్తులు ఉన్నాయని తెలుసుకుంటాడు. ఫలితంగా ఏం జరుగుతుందనేది కథ. ఇక ఇదే రోజున 'జీ 5'లో 'మారిగల్లు' అనే కన్నడ సిరీస్ స్ట్రీమింగ్ కి రానుంది.

